# శుభోదయం!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 299, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం - 11- జనవరి - 2025


## ట్రంప్ నైపుణ్యం కలిగిన సంధానకర్త.. ప్రజల దృష్టిని మరల్చేందుకే అలాంటి వ్యాఖ్యలు



నేషనల్ డెస్క్: అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కెనడాను అమెరికా 51వ రాష్ట్రంగా చేయాలంటూ ట్రంప్ ఇటీవలే కీలక సూచన చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఇద్దరు దేశాధినేతల మధ్య తీవ్ర వివాదం నెలకొంది. ట్రంప్ సూచనను ట్రూడో ఘాటుగా తిరస్కరించారు. మిగతా 2లో..

## ప్రధాని ట్రూడో స్థానంలో మార్చి 9న కొత్త నాయకుడి ఎన్నిక.. ప్రకటించిన లిబరల్ పార్టీ




నేషనల్ డెస్క్: కెనడా రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు. కెనడా ప్రధానమంత్రి పదవికి, అధికార లిబరల్ పార్టీ ఆఫ్ కెనడా అధినేత పదవికి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. సోమవారం ఒట్టావాలోని

## ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ



హైదరాబాద్: ఉత్తర తెలంగాణలో త్వరలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల కోసం అందరికంటే ముందుగా బీజేపీ తన అభ్యర్థులను ప్రకటించింది. నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, నిజామాబాద్-అదిలాబాద్-కరీంనగర్-మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కోమరయ్య, వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డి పేర్లను ఖరారు చేసింది. మిగతా 2లో..

# రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామన్న చంద్రబాబు

- రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం: చంద్రబాబు
- నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని వ్యాఖ్య
- రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్న సీఎం




**అమరావతి,:** కొత్త ఏడాదిలో రాష్ట్రంలో నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా మారిందని అన్నారు. తమను నమ్మిన ప్రజలు 93 శాతం స్ట్రైక్ రేట్ తో విజయాన్ని అందించారని... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామని చెప్పారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నిర్వహిస్తున్న నరెడ్కో ప్రాపర్టీ షోను

## ప్రాణాలు తీసిన వారిని ఎందుకు కాపాడుతున్నారు




- తిరుపతి తొక్కిసలాటకు టీటీడీ ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో, ఎస్పీ కారణమన్న రోజా
- సమాజ మెప్పు కోసం ఈ విషయాన్ని పవన్ అంగీకరించారని వ్యాఖ్య
- బాధ్యులపై చర్యలను ఎందుకు కోరడం లేదని ప్రశ్న

## ఏపీ యువత నైపుణ్యాల మెరుగుదలకు ఇన్ఫోసిస్ ఉచిత సహకారం..




**కుదిరిన కీలక ఒప్పందం**

- స్కిల్ సెన్సస్ ప్రీ-వాలిడేషన్ కోసం ఇన్ఫోసిస్‌తో ఒప్పందం కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఎంవోయూపై సంతకాలు
- ఇన్ఫోసిస్ చొరవ అభినందనీయమన్న ఐటీ, విద్యాశాఖ మంత్రి
- ఆర్థిక వనరులతో సంబంధం లేకుండా సహకారం అందించనున్న టెక్ దిగ్గజం

## 'హైడ్రా' మంచిదే.. రేవంత్‌పై వెంకయ్యనాయుడి ప్రశంసలు




- చెరువులు, కుంటల సంరక్షణకు ప్రభుత్వం మంచి చర్యలు తీసుకుంటోందని వెంకయ్య కితాబు
- హైడ్రా కూల్చివేతల విషయంలో అందరినీ సమ దృష్టితో చూడాలన్న మాజీ ఉప రాష్ట్రపతి
- కూల్చివేతల కారణంగా నష్టపోయిన పేదలను ఆదుకోవాలని సూచన

హైదరాబాద్, : హైదరాబాద్‌లో కనుమరుగువుతున్న చెరువులు, కుంటలను రక్షించేందుకు

# ఫోర్త్ సిటీ, ఆర్ఆర్ఆర్‌పై రేవంత్ కీలక వ్యాఖ్యలు

- హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించాం
- ఇతర దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందన్న సీఎం
- రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా అభివృద్ధి చేయడమే కల అన్న రేవంత్ రెడ్డి
- ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతం తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతుందన్న సీఎం




హైదరాబాద్: ప్రకృతి విపత్తులను ఎదుర్కోడానికి హైదరాబాద్ సిద్ధమవుతుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. వరదలు లేని నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాలనుకుంటున్నట్టు తెలిపారు. ఇదే సమయంలో తెలంగాణలో ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ సిటీని నిర్మించడమే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు.

సీఎం రేవంత్ రెడ్డి నేడు సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'జాతీయ కౌన్సిల్ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించడం సంతోషం. తెలంగాణ ఏర్పడి దశాబ్దం గడుస్తోంది.. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి మాకు ఓ కల ఉంది. అదే తెలంగాణ రైజింగ్. హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ సిటీ ని నిర్మించాలని నిర్ణయించుకున్నాం. న్యూయార్క్,

## కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ రెడ్డి ఏమీ చేయలేకపోతున్నారా




- ఫార్ములా కేసులో కేటీఆర్ అరెస్టైతే ఆందోళనలు ఎందుకు చేయాలని ప్రశ్న
- కేటీఆర్ స్వతంత్ర సమరయోధుడా? అని ఆగ్రహం
- కేటీఆర్ ఇష్టారీతిన మాట్లాడుతుంటే రేవంత్ రెడ్డి మౌనంగా ఎందుకు ఉంటున్నాడని ప్రశ్న

హైదరాబాద్, : కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి కప్పం కడుతున్నందుకే రేవంత్ రెడ్డి వారిని ఏమీ చేయలేక పోతున్నారా? అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై మండిపడ్డారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్టైతే ఆందోళనలు ఎందుకు చేయాలని ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వతంత్ర సమర యోధుడా? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్మును అక్రమంగా కట్టబెట్టారని ఆరోపించారు.

## రేవంత్ రెడ్డి ఈరోజు మాట్లాడింది.. ఐదేళ్ల క్రితమే కేటీఆర్ మాట్లాడారు




- కేటీఆర్ మొబిలిటీ వ్యాలీ ఐడియాను రేవంత్ రెడ్డి తస్కరించారని విమర్శ
- కేటీఆర్ ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌ను తీసుకువస్తే అవినీతి అంటున్నారని ఆగ్రహం
- ప్రభుత్వ పాలసీల మీద అక్రమ కేసులు పెడితే ఎలా? అని నిలదీత

హైదరాబాద్, : నేటి సీఐఐ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆద్యంతం ఎలక్ట్రిక్ వాహనాల గురించే మాట్లాడారని, కానీ అయిదేళ్ల క్రితమే

## ఇది నా తొలి పాడ్‌కాస్ట్.. కాస్త బెరుకుగా ఉంది



న్యూఢిల్లీ: తాను మనిషినేనని, దేవుణ్ని కాదని, మనుషులంతా ఏదొక తప్పు చేసినట్లు తాను కూడా తప్పులు చేస్తూ ఉంటానని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. డబ్ల్యూటీఎఫ్ సిరీస్‌లో భాగంగా జిరోడా కో-ఫౌండర్ నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్‌కాస్ట్ లో నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ' తప్పులు అనేవి జరుగుతూ ఉంటాయి. నేను కూడా కొన్ని తప్పులు చేసుంటాను. నేను కూడా మనిషినే కదా.. దేవుణ్ని అయితే కాదు. మనిషిని కాబట్టే తప్పులు చేయడం సాధారణంగా జరుగుతూ ఉంటుంది' అని మోదీ పేర్కొన్నారు.

సర్.. నాది బ్యాడ్ హిందీ

పాడ్‌కాస్ట్ ఆరంభంలో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. నిఖిల్ కామత్ మాట్లాడుతూ.. తనది 'బ్యాడ్ హిందీ' అని, తన హిందీ భాష సరిగా మిగతా 2లో..

# నేనే క్షమాపణ చెప్పాను.. మీకు చెప్పడానికి ఏంటి నామోషీ

- టీటీడీ ఛైర్మన్, సభ్యులు ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణ చెప్పాలన్న పవన్
- కొందరు అధికారులు పని చేయడం మానేశారని మండిపాటు
- కూటమి ప్రభుత్వం 15 ఏళ్లకు తక్కువ కాకుండా ఉండాలని ఆకాంక్ష
- సంక్రాంతి తర్వాత గ్రామాల పర్యటనకు పవన్
- ప్రతి జిల్లాలో కొన్ని గ్రామాల్లో పర్యటన
- పిఠాపురంలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం




**అమరావతి,:** తిరుమల తొక్కిసలాట ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ విషాద ఘటనపై టీటీడీ ఛైర్మన్, సభ్యులు ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణ చెప్పాలని సూచించారు. తానే క్షమాపణ చెప్పినప్పుడు... మీకు చెప్పడానికి నామోషీ ఏమిటని ప్రశ్నించారు. తాను మాత్రమే దోషిగా నిలబడాలా? అని ప్రశ్నించారు. వీఐపీ ట్రీట్మెంట్ తగ్గించాలని... కామన్ మేన్ ట్రీట్మెంట్ పెంచాలని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గం కుమారపురంలో గోకులం షెడ్లను పవన్ ప్రారంభించారు.

ప్రధాని ట్రూడో స్థానంలో మార్చి 9న కొత్త నాయకుడి ఎన్నిక..

# ప్రకటించిన లిబరల్ పార్టీ

మొదటి పేజీ తరువాయి

కెనడా ప్రధానమంత్రి పదవికి, అధికార లిబరల్ పార్టీ ఆఫ్ కెనడా అధినేత పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఒట్టావాలోని తన నివాసం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు ఆయన ప్రకటన చేశారు. ట్రూడో నిర్ణయంతో కెనడా తదుపరి ప్రధాని ఎవరనేది ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలోనే లిబరల్ పార్టీ కీలక ప్రకటన చేసింది. మార్చి 9న ట్రూడో స్థానంలో కొత్త నాయకుడిని ఎన్నుకోనున్నట్లు ప్రకటించింది. 'లిబరల్ పార్టీ ఆఫ్ కెనడా మార్చి 9న కొత్త నాయకుడిని ఎన్నుకుంటుంది. 2025 ఎన్నికల్లో పోరాడి గెలిచేందుకు సిద్ధంగా ఉంది' అని ఆ పార్టీ అధ్యక్షుడు సచిత్ మెహ్రా ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కొత్త నాయకుడే ప్రధాని అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కెనడా ప్రధానమంత్రి పదవి నుంచి తప్పుకుంటానని జస్టిన్ ట్రూడో ప్రకటించడంతో కొత్త ప్రధాని ఎన్నికకై అధికార లిబరల్ పార్టీలో కసరత్తు జరుగుతున్నది. ప్రధాని రేసులో ఐదుగురి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో ప్రధాన పోటీదారుగా భారత సంతతికి చెందిన అనితా ఆనంద్ (57) ఉన్నారు. ప్రస్తుతం ఆమె కెనడా రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అనిత తల్లిదండ్రులు భారత్ నుంచి కెనడాకు వలస వెళ్లారు. కెనడాలోని నోవా స్కోటియాలో జన్మించిన అనిత పొలిటికల్ స్టడీస్, న్యాయవిద్యను పూర్తి చేసి టొరంటో యూనివర్సిటీలో విద్యా బోధన చేశారు. ప్రధాని పదవికి ఆమె పేరును పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఆమెతోపాటు భారతీయ మూలాలు కలిగిన ఎంపీలు జార్జ్ చాహల్, చంద్ర ఆర్యతోపాటు ఉప ప్రధాని క్రిస్టియా ఫ్రీలాండ్, ఆర్థికవేత్త మార్క్ కార్నే, సైతం ఈ పదవికి పోటీ పడుతున్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

మొదటి పేజీ తరువాయి

నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, నిజామాబాద్-అదిలాబాద్-కరీంనగర్-మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమరయ్య, వరంగల్ -ఖమ్మం-నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డి పేర్లను ఖరారు చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాలతో కిషన్‌రెడ్డి అభ్యర్థులను ప్రకటించారు. ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి, రఘోత్తంరెడ్డి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డిల పదవీకాలం ఈ మార్చితో పూర్తి కానుంది. ఈ క్రమంలో.. ఏప్రిల్‌లో ఎన్నికలు ఉండే అవకాశం ఉంది. ఒకవైపు ఎన్నికల కోసం అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే ఓటర్ల జాబితా, ముసాయిదాను సిద్ధం చేసింది. మరోవైపు.. రెండుసార్లు అవకాశం కల్పించినా ఓటర్ నమోదుకు పెద్దగా స్పందన రావడం లేదు. దీంతో.. ఎన్నికల ప్రకటన వెలువడే వరకూ అవకాశం కల్పించాలని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు 12 జిల్లాల నుంచి ఓటు హక్కు కోసం మొత్తం 28వేల మందికి పైగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు దరఖాస్తు చేసుకోగా, పరిశీలన అనంతరం మొత్తం 22,554 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితాను ఫైనల్ చేశారు.

## 'హైడ్రా' మంచిదే.. రేవంత్‌పై వెంకయ్యనాయుడి ప్రశంసలు

**హైదరాబాద్, :** హైదరాబాద్‌లో కనుమరుగవుతున్న చెరువులు, కుంటలను రక్షించేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 'హైడ్రా' పేరుతో తీసుకుంటున్న చర్యలను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు సమర్థించారు. ప్రభుత్వాన్ని అభినందించారు. రేవంత్‌రెడ్డి చేస్తున్నది మంచిదేనని ప్రశంసించారు. అయితే, ఆక్రమణల కూల్చివేత విషయంలో అందరినీ ఒకేలా చూడాలని, ఈ కారణంగా నష్టపోయిన పేదలను ఆదుకోవాలని సూచించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో నిన్న 'ఉన్నత్ భారత్ అభియాన్' పేరిట నిర్వహించిన వర్క్‌షాప్‌లో మాట్లాడుతూ ఆయనీ వ్యాఖ్యలు చేశారు. దేశం బాగుండటం అంటే మనుషులతోపాటు నదులు, చెరువులు, అడవులు, పశువులు, పక్షులు వంటివి కూడా బాగుండాలని పేర్కొన్నారు. గ్రామీణ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన తనను రాజ్యాంగ పదవుల్లో కూర్చోబెట్టిన సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలన్న ఉద్దేశంతోనే పాఠశాలలు, యూనివర్సిటీలు, సాంస్కృతిక సంస్థలకు వెళ్లి సహకారం అందిస్తున్నట్టు వెంకయ్య తెలిపారు.

కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్‌కు కప్పం కడుతున్నందుకే

# రేవంత్ రెడ్డి ఏమీ చేయలేకపోతున్నారా

మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ ఏమైనా స్వతంత్ర సమరయోధుడా? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్మును అక్రమంగా కట్టబెట్టారని ఆరోపించారు. ఇప్పుడేమో బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫార్ములా ఈ-రేసులో కేబినెట్ ఆమోదం లేకుండానే విదేశీ కంపెనీకి అత్యవసరంగా కోట్లాది రూపాయలను విడుదల చేయాల్సిన అవసరం ఏం వచ్చిందన్నారు. ఫార్ములా ఈ రేస్‌తో ప్రభుత్వానికి రూ.700 కోట్లు లాభం వచ్చిందని కేటీఆర్ అంటున్నారని, మరి ఆ లాభాలు ఎక్కడ వచ్చాయో చూపించాలని సవాల్ విసిరారు. లొట్టపీసు సీఎం... లొట్టపీసు ప్రభుత్వమని కేటీఆర్ మాట్లాడుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నాడని నిలదీశారు. కేటీఆర్‌పై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. కేటీఆర్ అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడానికి కారణమేమిటన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ పెద్దలకు కప్పం కడుతున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాపై బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.ం

## రేవంత్ రెడ్డి ఈరోజు మాట్లాడింది.. ఐదేళ్ల క్రితమే కేటీఆర్ మాట్లాడారు

**హైదరాబాద్, :** నేటి సీఐఐ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆద్యంతం ఎలక్ట్రిక్ వాహనాల గురించే మాట్లాడారని, కానీ అయిదేళ్ల క్రితమే కేటీఆర్ వీటిపై జీవోలు తీసుకు వచ్చారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. కేటీఆర్ మొబిలిటీ వ్యాలీ ఐడియాను రేవంత్ రెడ్డి కవర్ పేజీ మార్చి భలే తస్కరించారని ఎద్దేవా చేశారు. ఇండస్ట్రీలో బజ్ సృష్టించేందుకే కేటీఆర్ ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌ను హైదరాబాద్‌కు తీసుకు వచ్చారని, కానీ దానిని కాంగ్రెస్ వాళ్లు అవినీతి అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై వారు ఎలాంటి చర్చకు సిద్ధంగా లేరని విమర్శించారు. రేవంత్ రెడ్డి చెబుతున్న ఫ్యూచర్ సిటీకి, కేటీఆర్ ఇదివరకే చెప్పిన మొబిలిటీ వ్యాలీకి తేడా ఏమిటో చెప్పాలని నిలదీశారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలే... గతంలో కేటీఆర్ మాట్లాడారన్నారు. కేటీఆర్ మాట్లాడితే తప్పు... మీరు మాట్లాడితే ఒప్పా? అని ప్రశ్నించారు. మీరు రోజూ కక్ష సాధింపు చర్యకు పాల్పడుతూ ప్రభుత్వ పాలసీల మీద అక్రమ కేసులు పెట్టుకుంటూ వెళితే ఎలా? అని నిలదీశారు. ఇలా చేస్తే ఏ కంపెనీ పెట్టుబడులు పెడుతుందని ప్రశ్నించారు. పారిశ్రామిక అభివృద్ధి అంటే రేవంత్ రెడ్డి తన బినామీలకు, బంధువులకు అప్పజెప్పినంత ఈజీ కాదని చురక అంటించారు.

# ఇది నా తొలి పాడ్‌కాస్ట్.. కాస్త బెరుకుగా ఉంది

మొదటి పేజీ తరువాయి

నిఖిల్ కామత్ మాట్లాడుతూ.. తనది 'బ్యాడ్ హిందీ' అని, తన హిందీ భాష సరిగా లేకపోతే క్షమించమంటూ మోదీకి విన్నవించాడు. ' నేను సౌత్ ఇండియన్. నేను ఎక్కువగా బెంగళూర్‌లో పెరిగాను. మా అమ్మది మైసూర్ కావడంతో అక్కడ వారంతా ఎక్కువగా కన్నడ మాట్లాడతారు. తండ్రిదేమో మంగళూరు. నేను స్కూల్‌లో హిందీ నేర్చుకున్నాను. కానీ భాషపై పట్టు సరిగా లేదు' అని మోదీకి చెప్పారు నిఖిల్ కామత్.

ఏం ఫర్లేదు.. ఇద్దరం కలిసి మేనేజ్ చేద్దాం

మనమిద్దరం కలిసి మేనేజ్ చేద్దాం. నేను నీ ముందే కూర్చొని మాట్లాడం నాకు కాస్త బెరుకుగా ఉంది. ఇది నాకు ఒక కఠినమైన పరీక్ష. ఎందుకంటే ఇదే నా తొలి పాడ్‌కాస్ట్. ఇది ప్రజల్లోకి ఎలా వెళుతుందో అనేది నాకు తెలియదు' అని మోదీ పేర్కొన్నారు. సుమారు రెండు గంటల పాటు సాగిన పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ అనేక విషయాలను షేర్ చేసుకున్నారు. తన బాల్యం, విద్య, రాజకీయం తదితర విషయాలను మోదీ షేర్ చేసుకున్నారు. తన కుటుంబ సభ్యుల మొత్తం దుస్తుల్ని తానే ఉతికేవాడినన్నారు. ఎందుకంటే ఊరి చెరువు దగ్గరకు వెళ్లడానికి మా వాళ్లు నాకు అనుమతి ఇచ్చారు కాబట్టి(నవ్వుతూ).. దుస్తులు ఉతికే బాధ్యత తీసుకునేవాడినన్నారు. ఈ వీడియోను ప్రధాని మోదీ తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దీన్ని అంతా ఎంజాయ్ చేస్తారని ఆశిస్తు న్నట్లు మోదీ పేర్కొన్నారు. 'ఈ పాడ్‌కాస్ట్‌ను మేము ఎంతో ఎంజాయ్ చేస్తూ చేశామని, మీరు కూడా ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను' అని వీడియో కింద మోదీ కామెంట్ చేశారు.

# రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామన్న చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నిర్వహిస్తున్న నరెడ్కో ప్రాపర్టీ షోను చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చంద్రబాబు తెలిపారు. నిర్మాణ రంగంపై 34 లక్షల మంది ఆధారపడి ఉన్నారని చెప్పారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చామని అన్నారు. భూ సమస్యలకు సంబంధించి గతంలో ఎన్నడూ చూడని విధంగా దరఖాస్తులు వస్తున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి కారణమని మండిపడ్డారు. భూ కబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామని చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ లక్ష్యమని అన్నారు. టీడీఆర్ బాండ్లలో డబ్బులు తీసుకుంది ఒకరు... నష్టపోయింది ఇంకొకరని చంద్రబాబు చెప్పారు. దీన్ని కూడా గత పాలకులు అక్రమాలకు వాడుకున్నారని... అవినీతికి పాల్పడ్డవారిని వదలిపెట్టబోమని... అమాయకుల్ని కాపాడతామని తెలిపారు. అమరావతి పనులను రూ.50 వేల కోట్లతో ప్రారంభిస్తామని చెప్పారు. రియల్ ఎస్టేట్ ఎక్కడ బాగుంటుందో అక్కడ సంపద సృష్టి జరుగుతుంది అన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు కన్నా పెద్దగా అమరావతి చుట్టూ 183 కి.మీ మేర రింగ్ రోడ్డుకు ప్లాన్ సిద్ధం చేశామని... అది పూర్తయితే గుంటూరు-అమరావతి పట్టణాలు కలిసిపోతాయని తెలిపారు. దేశంలో అమరావతి లాంటి నగరం మరొకటి రాదని... కొత్త నగరాన్ని బెస్ట్ మోడల్ సిటీగా నిర్మిస్తామని చెప్పారు. ఒక్క అమరావతినే కాదు విశాఖ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి లాంటి పట్టణాలను కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# ట్రంప్ నైపుణ్యం కలిగిన సంధానకర్త.. ప్రజల దృష్టిని మరల్చేందుకే అలాంటి వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి



ఈ విషయంపై ఇద్దరు దేశాధినేతల మధ్య తీవ్ర వివాదం నెలకొంది. ట్రంప్ సూచనను ట్రూడో ఘాటుగా తిరస్కరించారు. యూఎస్‌లో కెనడా విలీనమయ్యే అవకాశమే లేదని ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. మరోసారి అదే విషయంపై ట్రూడో స్పష్టతనిచ్చారు. సుంకాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ట్రంప్ విలీనం వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఈ మేరకు ట్రంప్‌పై ట్రూడో కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ చాలా నైపుణ్యం కలిగిన సంధానకర్త అంటూ వ్యాఖ్యానించారు. అమెరికా ప్రజలు చమురు, సహజ వాయువు, విద్యుత్, స్టీల్, అల్యూమినియం, కలప, కాంక్రీట్ వంటివన్నీ కెనడా నుంచే కొనుగోలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. తమ దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తానని ఆయన అంటున్నారు. అలా చేసే ముందు ప్రజల దృష్టిని మరల్చేందుకే విలీనం వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. అమెరికాలో కెనడా విలీనం ఎప్పటికీ జరగదని తేల్చి చెప్పారు. తమ ప్రజలు కెనడియన్లుగానే ఉండేందుకు ఇష్టపడతారని స్పష్టం చేశారు. టారిఫ్‌లు విధిస్తే వాటి ధరలు అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉందని ట్రూడో పేర్కొన్నారు. 2018 వాణిజ్య వివాదం సమయంలో అమెరికా వస్తువులను లక్ష్యంగా చేసుకొని కెనడా కౌంటర్ టారిఫ్‌లను ఉపయోగించడాన్ని ఈ సందర్భంగా ట్రూడో ప్రస్తావించారు. అయితే, ఈ సారి తాము అలా చేయకూడదని అనుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఒకవేళ అలా చేస్తే కెనడియన్లకు ధరలను పెంచినట్లైతుందని.. వాణిజ్య సంబంధాలను కూడా దెబ్బతీస్తుందని ట్రూడో వివరించారు.

వివాదం ఏంటి..?

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన ట్రంప్.. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటిరోజే కెనడా, మెక్సికో, చైనా వస్తువులపై భారీ సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలోకి అక్రమ వలసలు, మాదక ద్రవ్యాల స్మగ్లింగ్ నివారణకు ఇవి సహాయపడతాయని ఆయన చెప్పారు. మెక్సికో, కెనడాల నుంచి వచ్చే ప్రతి వస్తువుపై 25 శాతం సుంకం విధించే ఉత్తర్వులపై జనవరి 20 సంతకం చేస్తానని ట్రంప్ చెప్పారు. ఫెంటానిల్ స్మగ్లింగ్‌ను చైనా అరికట్టే వరకు ఆ దేశం నుంచి వచ్చే వస్తువులపై అదనంగా 10 శాతం సుంకం విధించాలనుకుంటున్నట్లు తెలిపారు. ఈ ప్రకటన తర్వాత ట్రంప్‌తో కెనడా ప్రధాని ట్రూడో భేటీ అయ్యారు. ఈ భేటీ సందర్భంగా ట్రూడోకు ట్రంప్ కీలక హెచ్చరికలు జారీ చేశారు. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాలను సరిహద్దుల్లోనే కట్టడి చేయాలని, లేదంటే సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇందులో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలని సూచించారు. ఈ క్రమంలో 'గవర్నర్ ఆఫ్ కెనడా' అంటూ ట్రూడోపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇక ఇంతలో కెనడా పధాని ట్రూడో రాజీనామా చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన ప్రకటన తర్వాత ట్రంప్ మరోసారి కెనడాను 51వ రాష్ట్రంగా చేయాలనే ప్రతిపాదనను పునరుద్ఘాటించారు. అమెరికాలో 51వ రాష్ట్రంగా ఉండటం కెనడాలో చాలా మంది ప్రజలకు ఇష్టమేనని వ్యాఖ్యానించారు. కెనడాకు అధికంగా రాయితీలు ఇచ్చి తమ దేశం ఎక్కువ కాలం నష్టపోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ విషయం కెనడా ప్రధాని ట్రూడోకు తెలుసు కాబట్టే రాజీనామా చేశారని వ్యాఖ్యానించారు. అమెరికాలో విలీనమైతే దిగుమతి సుంకాలు ఉండవని, పన్నులు తగ్గుతాయన్నారు. అంతేకాకుండా రష్యా, చైనాలకు చెందిన నౌకల నుంచి ఎలాంటి ముప్పు ఉండదని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ట్రంప్ ప్రతిపాదనపై ట్రూడో ఘాటుగా స్పందించారు. అలా జరిగే సమస్యే లేదని తేల్చి చెప్పారు. ఇదే అంశంపై ఇప్పుడు మరోసారి క్లారిటీ ఇచ్చారు.

# ఫోర్త్ సిటీ, ఆర్ఆర్ఆర్‌పై రేవంత్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి




అదే తెలంగాణ రైజింగ్. హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ సిటీ ని నిర్మించాలని నిర్ణయించుకున్నాం. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ వంటి నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుంది. భారతదేశంలోనే గొప్ప నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్నాం.. ఇందులో సేవా రంగం మాత్రమే ఉంటుంది. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

ఈవీ బస్సులే..

ఇక, తెలంగాణలో 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకువస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించాం. భారతదేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా అమ్ముడవుతున్న రాష్ట్రం తెలంగాణ. ప్రకృతి విపత్తులను ఎదుర్కొనడానికి హైదరాబాద్ సిద్ధమవుతోంది. వరదలు లేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనుకుంటున్నాం. మూసీ పునరుజ్జీవనంతో 55 కిలో మీటర్ల వరకు మంచినీటితో ప్రవహించేలా చేయబోతున్నాం. 2050 సంవత్సరానికి అవసరమయ్యే తాగు నీటి అవసరాలకు కావాల్సిన కార్యచరణను ఇప్పటి నుంచే ప్రారంభించాం.

ఆర్ఆర్ఆర్..

రీజినల్ రింగ్ రోడ్ ప్రణాళికల దశలో ఉంది. 360 కి.మీల పొడవు రీజినల్ రింగ్ రోడ?ను నిర్మిస్తున్నాం.. దాని చుట్టూ రీజినల్ రింగ్ రైల్వేను ప్లాన్ చేస్తున్నాము. ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్‌లను అనుసంధానించే రేడియల్ రోడ్లు కూడా నిర్మించబోతున్నాం. రెండు రింగ్ రోడ్డుల మధ్య ప్రాంతం తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతుంది. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఈవీలు, సోలార్ వంటి పరిశ్రమలను ఇక్కడ ఏర్పాటు కాబోతున్నాయి. స్కిల్స్, ఉద్యోగాల కల్పనపై ప్రధానంగా దృష్టి సారించాం. ప్రపంచంలో హైదరాబాద్‌ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్ బయట ఉన్న గ్రామీణ తెలంగాణలో వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, కోల్డ్ స్టోరేజీలు, గిడ్డంగుల వంటి వాటిపైన దృష్టి పెడతాము. తెలంగాణ కు తీరప్రాంతం లేదు. అందుకే ఇక్కడ డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నాం. ఏపీలోని బందర్ ఓడరేవుతో అనుసంధానం చేస్తూ ప్రత్యేక రహదారితో పాటు రైల్వే కనెక్షన్ ఏర్పాటు చేయబోతున్నాం. మన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందాలని, మార్కెట్లు స్వేచ్ఛగా పనిచేయాలని మేము కోరుకుంటున్నాము. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మాతో కలిసి రండి. అందరం కలిసి అద్భుతాలు సృష్టిద్దాం. భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అత్యున్నత వ్యాపార సౌలభ్యాన్ని నేను మీకు అందిస్తాను' అంటూ కామెంట్స్ చేశారు.

# నేనే క్షమాపణ చెప్పాను.. మీకు చెప్పడానికి ఏంటి నామోషీ

మొదటి పేజీ తరువాయి



వీఐపీ ట్రీట్మెంట్ తగ్గించాలని... కామన్ మేన్ ట్రీట్మెంట్ పెంచాలని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గం కుమారపురంలో గోకులం షెడ్లను పవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే, చంద్రబాబు నాయకత్వాన్ని నమ్మి మీరంతా ఓట్లు వేశారని... ఎక్కడ తప్పు జరిగినా స్పందించే గుణం ఉండాలని... అందుకే తిరుపతి తొక్కిసలాట ఘటనపై మనస్ఫూర్తిగా క్షమాపణ కోరానని పవన్ అన్నారు. గోకులాల ద్వారా చిన్న, కౌలు రైతులు బాగుపడతారని పవన్ చెప్పారు. వైసీపీ పాలనలో 268 గోకులం షెడ్లను నిర్మిస్తే... ఈ ఆరు నెలల్లో తమ ప్రభుత్వంలో 12,500 షెడ్లను నిర్మించామని తెలిపారు. భవిష్యత్తులో 20 వేల గోకులాలను నిర్మిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో అలవాటు పడిన కొందరు అధికారులు పని చేయడం మానేశారని పవన్ మండిపడ్డారు. తనకు అధికారం అంటే అలంకారం కాదని చెప్పారు. ఎవరైనా ఇష్టానుసారం వ్యవహరిస్తే తొక్కి నార తీస్తానని హెచ్చరించారు. 15 ఏళ్లకు తక్కువ కాకుండా కూటమి ప్రభుత్వం ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు. తనకు డబ్బు, పేరు మీద ఇష్టం లేదని... తనకు బాధ్యత మాత్రమే ఉందని అన్నారు. పిఠాపురం నుంచి జిల్లాల పర్యటనను మొదలు పెడతానని చెప్పారు.

గ్రామాల పర్యటనకు రెడీ అవుతున్న పవన్.. గ్రామాల్లోనే టెంట్ లలో బస

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేరుగా ప్రజలతో మమేకం అయ్యేందుకు రెడీ అవుతున్నారు. సంక్రాంతి తర్వాత గ్రామాల పర్యటనను చేపడుతున్నారు. ప్రతి జిల్లాలో కొన్ని గ్రామాల్లో ఆయన పర్యటించనున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన టెంట్ లో బస చేసి... అదే క్యాంప్ కార్యాలయంగా విధులు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన కార్యాచరణను అధికారులు ఇప్పటికే సిద్ధం చేసినట్టు సమాచారం. శ్రీకాకుళం జిల్లా నుంచి గ్రామాల పర్యటనకు పవన్ శ్రీకారం చుట్టనున్నారు. మరోవైపు పవన్ నేడు పిఠాపురంలో పర్యటించనున్నారు. తన పర్యటనలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన మినీ గోకులాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం స్థానిక మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సంక్రాంతి వేడుకల్లో పాల్గొని, అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించనున్నారు. ఆ తర్వాత గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయంతో పాటు పలు ప్రారంభోత్సవాలను వర్చువల్ గా చేయనున్నారు. అనంతరం బహిరంగసభలో పాల్గొంటారు.

# ఏపీ యువత నైపుణ్యాల మెరుగుదలకు ఇన్ఫోసిస్ ఉచిత సహకారం..



**అమరావతి,:** రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్కిల్ సెన్సస్ కార్యక్రమాన్ని మరింత ప్రయోజనకరంగా రూపుదిద్దేందుకు అవసరమైన సాంకేతిక సహకారం అందించడానికి ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ ఇన్ఫోసిస్ ముందుకొచ్చింది. ఎటువంటి ఆర్థిక వనరులతోనూ సంబంధం లేకుండానే స్కిల్ సెన్సస్‌లో భాగంగా జనరేటివ్ ఏఐని ఉపయోగించి నైపుణ్యాలను అందించనుంది. ఇందుకోసం ఇన్ఫోసిస్, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ మేరకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద స్కిల్ సెన్సస్ డాటా ప్రీ-వాలిడేషన్‌కు సహకారం అందించేందుకు ఇన్ఫోసిస్ ముందుకు రావడం అభినందనీయమని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రశంసించారు. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలో యువత ప్రస్తుత నైపుణ్యాలను అంచనా వేసి, మార్కెట్ డిమాండ్ కు తగ్గట్టుగా వారికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇవ్వడానికి మార్గం సులభతరం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాల లక్ష్య సాధనలో భాగస్వామి కావడానికి ఇన్ఫోసిస్ ముందుకు రావడం హర్షణీయమని లోకేశ్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ ప్రతినిధులు సంతోష్, తిరుమల, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్‌మెంట్ ఉన్నతాధికారులు గణేష్ కుమార్, దినేష్ కుమార్, రఘు పాల్గొన్నారు.

యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్‌లతో నేర్చుకోవడం సులభం

డిజిటల్ లెర్నింగ్‌లో భాగంగా ఇన్ఫోసిస్ సంస్థ లెర్నింగ్ పాత్‌వేస్‌కు విద్యార్థులను కనెక్ట్ చేసే యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్‌లను సృష్టించనుంది. దీంతో, నిరంతర అభ్యాసాన్ని సులభతరం చేస్తుంది. పరిశ్రమ అవసరాలను తీర్చడానికి ఏపీఎస్ఎస్‌డీసీకి సహకరిస్తుంది. ఔత్సాహికులకు ఉచితంగా నేర్చుకునే అవకాశాలను కల్పించడం, సాంకేతికత అభివృద్ధి, డిజిటల్ ప్లాట్‌ఫామ్ నిర్వహణను ఇన్ఫోసిస్ చేపడుతుంది. అభ్యర్థుల నైపుణ్యాలను సమర్థవంతంగా అంచనా వేయడానికి 'జనరేటివ్ ఇన్ఫోసిస్ డిజిటల్ ప్లాట్ ఫామ్'ను అభివృద్ధి చేసి అందిస్తుంది. ఈ ప్లాట్‌ఫామ్ వివిధ పరిశ్రమలలో అవసరమైన నైపుణ్యాలను సూచిస్తుంది. తద్వారా అభ్యర్థుల ప్రస్తుత నైపుణ్య స్థాయిలను అంచనా వేసి పెంచుకోవాల్సిన నైపుణ్యాలపై దృష్టి పెడతారు. ప్రాథమిక అంచనాను బట్టి అభ్యర్థుల తదుపరి మెరుగుపరచుకోవాల్సిన నైపుణ్యాలను సిఫార్సు చేస్తారు.

ఉచితంగా ఆన్‌లైన్ కోర్సులు, వర్క్‌షాప్‌లు

ఒప్పందంలో భాగంగా ఇన్ఫోసిస్ 'స్ప్రింగ్‌బోర్డ్' ప్లాట్‌ఫామ్‌లో క్యూరేటెడ్ లెర్నింగ్ పాత్‌వేస్‌తో ఔత్సాహికులు కనెక్ట్ కావొచ్చు. దీని ద్వారా ఉచిత ఆన్‌లైన్ కోర్సులు, వర్క్‌షాప్‌లు నిర్వహించి నైపుణ్యాలను అంచనా వేస్తారు. తద్వారా నైపుణ్యాలు, కెరీర్ ఆకాంక్షలకు అనుగుణంగా నిరంతర నైపుణ్యాభివృద్ధి కోసం ఇన్ఫోసిస్ సాంకేతిక సహకారాన్ని అందిస్తుంది. ఇన్ఫోసిస్ పారదర్శకంగా, డేటా ఆధారిత ఫలితాలను నిర్ధారిస్తూ నైపుణ్య అంచనాల పురోగతి, ఫలితాలను ట్రాక్ చేస్తుంది. రాష్ట్రంలో 15-59 సంవత్సరాల మధ్య వయసుగల 3.59 కోట్ల మంది ఇన్ఫోసిస్ ప్రీ-వాలిడేషన్ ద్వారా శిక్షణ పొందవచ్చు. అంతేకాదు, ఈ ఒప్పందంతో ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం చేపడుతున్న స్కిల్ సెన్సస్ ఫ్రేమ్‌వర్క్, స్కిల్ అప్లికేషన్‌లో డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఏకీకరణ సులభతరం అవుతుంది.

## ప్రాణాలు తీసిన వారిని ఎందుకు కాపాడుతున్నారు



**అమరావతి,:** కూటమి ప్రభుత్వం, టీటీడీ నిర్లక్ష్యం కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా ఆవేదనవ వ్యక్తం చేశారు. ఈ ఘటనకు టీటీడీ ఛైర్మన్, ఈవో, అదనపు ఈఓ, జిల్లా ఎస్పీ ప్రధాన కారణమని అన్నారు. ప్రజల్లో అగ్రహం రావడంతో... సమాజ మెప్పు కోసం ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా అంగీకరించారని చెప్పారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి పూర్తిగా విఫలమయ్యారనే విషయం పవన్ మాటలతో స్పష్టమయిందని రోజా అన్నారు. కీలక స్థానంలో ఉన్న ప్రధాన అధికారులు, పాలకమండలి వైఫల్యం కారణంగా ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. అందుకు కారణమైన టీటీడీ ఛైర్మన్, ఈఓ, అదనపు ఈఓలపై చర్యలు తీసుకోవాలని పవన్ ఎందుకు అడగరు? అని ప్రశ్నించారు. సమాజంలో ఉన్న అభిప్రాయాన్ని తాను చెప్పడం ద్వారా ప్రజలు మెప్పు పొందటం, చంద్రబాబుకు ఇష్టమైన అధికారులపై చర్యలు కోరకుండా తన రాజకీయ ప్రయోజనాలు కాపాడుకోవడం... ఇదేనా మీ సనాతన ధర్మం? అని పవన్ ను రోజా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వేర్వేరుగా వచ్చారంటేనే అర్థం అవుతుంది మీ వ్యూహం ఏమిటో అని వ్యాఖ్యానించారు.

## చెవిరెడ్డికి హైకోర్టులో షాక్.. క్వాష్ పిటిషన్ కొట్టివేత

### చెవిరెడ్డి పిటిషన్ ను తోసిపుచ్చిన ఏపీ హైకోర్టు

### బాలికపై అత్యాచారం జరిగిందంటూ చెవిరెడ్డి వ్యాఖ్యలు

### చెవిరెడ్డిపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు షాకిచ్చింది. ఆయనపై నమోదైన పోక్సో కేసును కొట్టివేసేందుకు నిరాకరిస్తూ శుక్రవారం తీర్పు చెప్పింది. చెవిరెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను తోసిపుచ్చింది. గతంలో పద్నాలుగేళ్ల బాలికపై అత్యాచారం జరిగిందని చెవిరెడ్డి వ్యాఖ్యానించారని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేశారని ఫిర్యాదులు రావడంతో పోలీసులు ఆయనపై పోక్సో కేసు నమోదు చేశారు. దీనిని కొట్టివేయాలంటూ చెవిరెడ్డి హైకోర్టును ఆశ్రయించగా.. తాజాగా హైకోర్టు తీర్పు వెలువరించింది.

చెవిరెడ్డిపై ఇదీ కేసు..

తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలానికి చెందిన ఓ బాలిక (14) ఇటీవల తనపై దుండగులు దాడి చేశారని తల్లిదండ్రులకు చెప్పింది. స్కూలు నుంచి తిరిగి వస్తుంటే ముసుగు ధరించిన కొంతమంది వ్యక్తులు తనను అడ్డుకుని, మత్తుమందు తాగించారని తెలిపింది. ఈ విషయం తెలిసి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సదరు బాలిక చదివే స్కూలుకు వెళ్లారు. బాలికపై అత్యాచారం జరిగిందని వ్యాఖ్యానించారు. బాధితురాలికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దీంతో స్పందించిన పోలీసులు సదరు బాలికకు వైద్య పరీక్షలు జరిపించారు. అయితే, బాలికపై అత్యాచారం జరగలేదని వైద్యులు నివేదిక ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించి పూర్వాపరాలు తెలుసుకోకుండా బాలికపై అత్యాచారం జరిగిందని వ్యాఖ్యానించడం, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో బాలిక తండ్రి చెవిరెడ్డిపై ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు చెవిరెడ్డిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు.

## ఇక్కడ స్వామివారిని దర్శించుకుంటే ఏడాదంతా మంచే



వెంకటగిరి ఇంచార్జ్ విసి సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలంలోని (పెద్దకోన)లో వెలిసిన శ్రీయోగలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ముక్కోటి ఏకాదశి రోజు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు వెలిగొండ అడవిలలో కొండల మధ్య ప్రకృతి అందాలతో ఆలయం కనువిందు చేస్తుంది. ఇక్కడికి భక్తులతో పాటు పర్యావరణ ప్రేమికులు విచ్చేస్తారు. ముక్కోటి ఏకాదశి రోజున స్వామివారిని దర్శించుకుంటే ఆ సంవత్సరం అంతా దిగ్విజయంగా సాగుతుందని భక్తుల నమ్మకం. ఇక్కడ ప్రతి శనివారం స్వామివారికి అభిషేకం పూల అలంకరణ పల్లకి సేవ మధ్యాహ్నం అన్నదానం జరగటం ఇక్కడ విశేషం.

## అంగన్వాడీ కేంద్రంలో సంక్రాతి పండుగ ముందస్తు సంబరాలు



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణం లోని పడమటి చకాలిపాలెం అంగన్వాడీ కేంద్రంలో సంక్రాంతి పండుగ ముందస్తు సంబరాలు నిర్వహించారు. తెలుగు సంస్కృతిని ప్రతిబింబిస్తూ సంప్రదాయ దుస్తుల్లో చక్కగా అలంకరించుకొని కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అచ్చ తెలుగు పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా నిర్మించి బొమ్మలకొలువులతో



రంగవల్లులు, హరిదాసులు వేశాధారణ భోగిమంటలు, గొబ్బెమ్మలు, చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోయటం వంటి కార్యక్రమాలతో,చిన్నరాలను అలరించి కనువిందు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ఝాన్సీ మాట్లాడుతూ తెలుగు వారి పండుగల్లో అతి ప్రధానమైనది సంక్రాంతి పండుగని సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సమయం కాబట్టి మకర సంక్రాంతి అని పిలుస్తారని తెలియజేసి. చిన్నారులకు మరియు వారి తల్లితండ్రులకు ముందుగా సంక్రాతి శుభాకాంక్షలు తెలిజేశారు. ఈ కార్యక్రమం లో ఆయా రమాదేవి పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు నివేశణ స్థలాలు పంపిణీ చేయాలి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):అర్హులైన పేదలందరికీ నివేషణ స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య అన్నారు శుక్రవారం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు స్థానిక సిపిఐ నియోజవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయ డిప్యూటీ తాసిల్దార్ కు సిపిఐ నాయకులు కార్యకర్తలు వివేసినా స్థలాలు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమానికి హాజరైన మాలకొండయ్య మాట్లాడుతూ సొంత గృహాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఒక్కో నివాసంలో మా కుటుంబానికి చెందిన మూడు నాలుగు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని అలాంటి వారిని గుర్తించి వెనువెంటనే స్థలాలు మంజూరు చేసే గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు స్పందించిన డిప్యూటీ తాసిల్దార్ తాసిల్దార్ కు సమస్య వివరిస్తానని పేర్కొన్నారు కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆనందమోహన్ రామారావు ఉప్పుటూరి మాధవరావుబాల బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో కనువిందు గా సంక్రాంతి సంబరాలు



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణం లోని స్థానిక పామూరు రోడ్ నందు గల ఒలంపియాడ్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలంకరణతో అలరించారు. చిన్నపిల్లలకు ఎటువంటి దిష్టి, దోషాలు కలగకుండా భోగి పండ్లు



పోశారు. ఈ సందర్భంగా బి .ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు గారు మాట్లాడుతూ.. సంక్రాంతి అంటేనే భోగ భాగ్యాలతో,సిరి సంపదలతో.. ప్రతి ఇల్లు కళకళలాడుతూ ఉండే పండుగని ఈ పండుగను మీ కుటుంబ సభ్యులతో హాయిగా జరుపుకోవాలని ముందస్తుగా విద్యార్థులకి,తల్లిదండ్రులకి,ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ.. మన తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను భవితకు తెలియజేయడం ఈ సంక్రాంతి సంబరాల ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్ బి.నరేంద్ర బాబు,స్కూల్ డీన్,ప్రిన్సిపాల్స్, విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యం నేరం : ఈఈ హైమావతి



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో విద్యుత్ చౌర్యం పై విజిలెన్స్ దాడులు పామూరు మండల పరిధిలోని, విజిలెన్స్ ఈ ఈ హైమావతి మరియు కనిగిరి ఈ ఈ వీరయ్య ల అధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు .విజలెన్స్ ఈ ఈ హైమావతి తనీఖీల వివరాలను వివరించారు.సిబ్బంది మొత్తం 23బృందాలుగా ఏర్పడి 720 సర్వీసలను తనీఖి చేసినట్లు తెలిపారు. ఇందులో 62మంది అధిక లోడ్ లు వాడుతున్నట్లు గుర్తించి వారికి నోటీసులు జారీ చేసి, విద్యుత్ చౌర్యం చేస్తున్న 8మంది పై కేసులు నమోదు చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.కనిగిరి ఈ ఈ మాట్లాడుతూ వినియోగదారులు విద్యుత్ ను అక్రమం గా వినియోగించినచో అలాంటివారు చట్టప్రకారం శిక్షార్హులవుతారని వారు హెచ్చరించారు. ముఖ్యంగా వినియోగదారులు వారి యొక్క బిల్లులను సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించవలసిందిగా సూచించారు. మరియు పి ఎం సూర్యఘర్ పథకంను ప్రతి ఒక్కరు వినియోగించుకోవలసిందిగా కోరారు.ఈ తనీఖలలో పామురు డిప్యూటీ ఈ ఈ డివి క్రిష్ణారెడ్డి,కనిగిరి డిప్యూటీ ఈ ఈ ఉమాకాంత్ మరియు అన్ని మండలాల ఏఈలు పాల్గొన్నారు.

## గుమ్మలంపాడు లో ప్రారంభం అయిన క్రికెట్ టోర్నమెంట్



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్):కీర్తిశేషులు బొల్లా మాల్యాద్రి చౌదరి జ్ఞాపకార్థం పామూరు మండలం గుమ్మలంపాడు లో గురువారం నుంచి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం అయింది. ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు తదితరులు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల వేళ ఇలాంటి ఆటల పోటీలు యువతలో స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయని అన్నారు. గెలుపొందిన టీం లకు దాతల సహాయంతో బహుమతులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బద్దిపూడి మార్కు, దేవరపు మాల్యాద్రి, కావేరి రసూల్, అబ్బూరి శేషయ్య పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిరుమల మాడవీధులను తలపించిన పామూరు మాడవీధులు గిరిరాజు రాజే అంటున్న భక్తులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):హిందువులు అతి పవిత్రంగా భావించే వైకుంఠ ఏకాదశి వేడుకలు చారిత్రాత్మక ఆలయం కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని శ్రీ మదన వేణుగోపాలస్వామి ఆలయం, శ్రీ వల్లి సమేత భుజంగేశ్వర స్వామి ఆలయాల్లో ఈవో గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో స్థానిక ఆలయ సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో వైభవంగా స్వామివార్ల ఉత్తర ద్వార దర్శనం నిర్వహించారు. వేకువజాము నుంచి వేద పండితులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వచనాలు అందించారు. భక్తులను అలరించిన కోలాటం, నృత్యాలుముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ మదన వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన



కోలాటాలు, నృత్యాలు భక్తులను ఆనంద డోలికల్లో తెలియాడేటట్లు చేసినట్లు స్థానికులు తెలిపారు. అబ్బురపరిచిన ఆలయ అలంకారాలుగతంలో ఎన్నడు లేని విధంగా వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన వివిధ రకాల పూలతో ఆలయాలను, స్వామివార్లను, ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించడం జరిగింది. అనంతరం పామూరు మాడవీధులలో స్వామివారిని మేళ తాళాలతో, భాజా భజంత్రీలతో టపాకాయల మోతలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండ్ల నారాయణ, కొండిశెట్టి రమణయ్య, ఎన్ సాంబయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, పందిటి హరీష్, ఉమ్మడిశెట్టి శ్రీను, జంకాల నరేష్, గుత్తి రాజా, కావిటి సుబ్బయ్య, యోగి రెడ్డి, నారాయణస్వామి పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తర ద్వార దర్శనం వల్ల సకల శుభాలు చేకూరుతాయి మెంటా నరసింహారావు కొండిశెట్టి రమణయ్య బండ్ల నారాయణ



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్థానిక శ్రీ మదన వేణుగోపాల స్వామి ఆలయంలో, శ్రీ వల్లి సమేత భుజంగేశ్వర స్వామి ఆలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చిన స్వామివార్లు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు ఫైర్ బ్రాండ్ మెంటా నరసింహారావు, కొండిశెట్టి రమణయ్య, బండ్ల నారాయణ లు మాట్లాడుతూ ఒక్క వైకుంఠ ఏకాదశి నాడు మాత్రమే స్వామివార్లను ఉత్తర ద్వార దర్శనంగా దర్శించుకునే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకున్నట్లు వారు తెలిపారు. ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తి కలుగుతుంది భక్తులకు విశ్వాసమని వారన్నారు.

## బంగారు బాల్యం పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి తాహసిల్దార్ రమణారావు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): మండల స్థాయి విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి బంగారు బాల్యం కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చెయ్యాలని తహసిల్దార్ రమణారావు కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ప్రతినెల రెండవ శుక్రవారం మండల స్థాయి అధికారులు బంగారు బాల్యం కమిటి సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గోళ్ల .పద్మజ ఎంపీడీవో, విద్యాశాఖ, పోలీస్ శాఖ, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ సమన్వయంతో బంగారు బాల్యం మండల కమిటీ కృషి చేయాలని తహసిల్దార్ రమణారావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలని, ,బాల్య వివాహాలన పై అవగాహన కలిగించాలని,బాల కార్మిక వ్యవస్థ పై దృష్టి సారించి బాలలంతా బడికి వెళ్ళేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా వివాహ నమోదు చట్టం పై అవగాహన కలిగించి గ్రామంలో జరుగు వివాహలను నమోదు చేయాలని తీర్మానం చేశారు.కార్యక్రమంలో విద్యాశాఖ ప్రతినిధి రవి, ఎంపీడీవో కార్యాలయ ప్రతినిధి సుచరిత తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి లో పల్లెపండగ క్రింద గోకుల షెడ్లు ప్రారంభం...

తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): పల్లె పండుగ క్రింద మంజూరైన గోకుల షెడ్లు టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ హేమచంద్ర శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాలు నాయుడు మాట్లాడుతూ పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు పల్లె పండగలో భాగంగా సిమెంటు రోడ్లు గోకులం షెడ్లను జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద నిర్మించడం జరిగిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్ కుమార్ అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ ప్రదీప్ కుమార్, టిడిపి నాయకులు శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ జయరాముడు, ఫీల్డ్ అసిస్టెంట్ హేమాద్రి నాయుడు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విజన్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



యాడికి జనవరి 10 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ )స్థానిక విజన్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా యాడికి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈరన్న పాల్గొని విజన్ విద్యార్థుల ముగ్గుల పోటీలను , బొమ్మల కొలువు మరియు కోలాటం కార్యక్రమాలను వీక్షించారు.తదుపరి విజన్ విద్యార్థుల చే బుర్రకథ, హరిదాసు, పిట్టలదొర , శోదమ్మ వంటి సంప్రదాయ గెటప్ లు , ఆయా పాత్రల లో విద్యార్థుల వేశ,భాషలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.సాంస్కృతిక శాస్త్రీయ నృత్యాలు సైతం అలరించాయి.తదుపరి ముగ్గుల పోటీలు, గాలి పటం తయారీ, రూబిక్ కాంపిటేషన్ లలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు,తల్లిదండ్రులు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో తిరం పురం నీలకంఠ, ఆది నారాయణ, గుండా నారాయణ స్వామి, వెంకట స్వామి, విజన్ విద్యార్థుల తల్లిదండ్రులు,విజన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు....

# భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని చంపుతామని బెదిరింపు

### ప్రభుత్వం రక్షణ కల్పించి న్యాయం చేయాలి : కోనేరు మురళీ కృష్ణ



విజయవాడ: (శుభోదయం న్యూస్) : తమకు చెందిన భూమిలో కొంత బాగాన్ని వేరే నెంబరు తో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని మా జోలికి వస్తే చంపుతామని స్థానిక నాయకులు బెదిరిస్తున్నారని బాధితుడు కోనేరు మురళీ కృష్ణ ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా(పాతది కృష్ణాజిల్లా) నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం సోమవరం గ్రామంలో 1963 లో గ్రామానికి చెందిన మల్లవరపు కేశవరాయ శర్మ అనే రైతు నుంచి సర్వే నెం.558/5ఎ లో మందా గంగాధర్ రెడ్డి 75 ఎకరాలు, 2006 లో తన భార్య శారద పేరుతో 38 ఎకరాలు భూమి కొనుగోలు చేసి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. కుటుంబ అవసరాల నిమిత్తం కొనుగోలు దారులను సంప్రదించగా తన పక్కనే ఉన్న గంగాధర్ రెడ్డి భూమి లో ఎ 4.30 సెంట్లు, తన భూమిలో ఎ 3.15 సెంట్లు కలిపి మొత్తం ఎ 7.45 సెంట్లు భూమి ఆర్.ఎస్ నెం.352 తో బ్లాక్ లో ఉందని చెప్పారన్నారు. ఈ విషయమై చాట్రాయి మండల తహసిల్దార్ దాసరి ప్రశాంతిని సంప్రదించగా బ్లాక్ లో నుంచి రిలీజ్ చేసేందుకు రూ.5 లక్షలు డిమాండ్ చేయగా చెల్లించామని తెలిపారు. అనంతరం కొనుగోలుదారుని సంప్రదించగా 1బి అడంగల్ లో కూడా మార్పు చేయించాలని కోరినట్లు తెలిపారు. దిక్కుతోచని స్థితిలో విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి దృష్టికి తీసుకెళ్లగా రెవెన్యూ అధికారులు వద్దకే వెళ్ళండని చెప్పి పంపించి వేశారన్నారు. ఈ క్రమంలో సోమవరం గ్రామ సర్పంచ్ శోభన్ బాబు, కొత్తగూడెం మాజీ సర్పంచ్ చల్లగుండ్ల రాజారత్నం, ఎంపీటీసీ జగన్మోహన్రావు లు కుట్రజేసి వాళ్ల పేరు మీద ఆన్లైన్ చేసి వేరే వాళ్లకు తమకు తెలియకుండానే వీఆర్వో రిపోర్ట్, సర్వే ఏవి లేకుండానే గత సంవత్సరం డిసెంబర్ 19వ తేదీన అమ్మకం ద్వారా రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. ఇదేమని ప్రశ్నిస్తే మీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోండని తమ జోలికి వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం, డిప్యూటీ సీఎం లు తక్షణమే స్పందించి తమ భూమిని తమకు అప్పగించడంతోపాటు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలోవి. విజయ్, జె. వెంకటేశ్వరరావు, పి. నాగరాజు పాల్గొన్నారు.

# సింగరాయకొండలో "బంగారు బాల్యం" మండల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - కస్టమర్ తో జాలయ్య (శుభోదయం న్యూస్ ):-ప్రకాశం జిల్లా కలెక్టర్ గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "బంగారు బాల్యం" కార్యక్రమానికి సంబంధించి మండల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం ఈరోజు సింగరాయకొండ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయమణి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో తహసీల్దార్ రవి కుమార్ గారు మాట్లాడుతూ, బాలల ఆదరణ తప్పనిసరిగా నమోదు చేయాలని, అలాగే బర్త్ సర్టిఫికెట్లపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఎంపీడీవో జయమణి గారు బాల్యవివాహాలు, బాల కార్మికులను గుర్తించి వారికి తగిన అవగాహన కల్పించాలని సూచించారు.సిడిపిఓ సిహెచ్. నాగమల్లేశ్వరి గారు కిషోర్ బాలికల కౌమార దశ సమస్యలు మరియు వారి అభివృద్ధి గురించి వివరించారు.సాంత్వనా సేవాసమితి డైరెక్టర్ జయకుమార్ మాట్లాడుతూ, "బంగారు బాల్యం" వంటి మంచి కార్యక్రమాలను ప్రారంభించిన కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీస్ సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరం పై దాడి..

## అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### సింగరాయకొండ ఎస్సై బి మహేంద్ర



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): సింగరాయకొండ పోలీసులు శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో సుబ్బరామిరెడ్డి ఫ్యాక్టరీ వెనక భాగంలో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడులు నిర్వహించి, వారి వద్ద నుండి ?6,300 నగదు సీజ్ చేయడం జరిగింది.సింగరాయకొండ ఎస్ఐ మహేంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ, వచ్చే సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కడైనా కోడిపందాలు గానీ, పేకాట గాని నిర్వహించినట్లు గుర్తించినట్లయితే, వారి పై చట్టబద్ధమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అలాగే, అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిపై చాలా తీవ్రంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రజలందరూ సహకరించి శాంతియుతమైన పండుగను జరుపుకోవాలని ఎస్ఐ బి మహేంద్ర విజ్ఞప్తి చేశారు.

# మండల సర్వసభ్యసమావేశానికి అధికారులు డుమ్మా




ఎర్రగొండపాలెం మండల రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్) : మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధికారులు డుమ్మాకొట్టడంతో వైసీపీ ప్రజాప్రతినిదులు సభను బహిష్కరించి కార్యాలయం ఎదురు నిరసనకు దిగారు , దీంతో యర్రగొండపాలెం మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడిన సంఘటన చోటుచేసుకుంది... యర్రగొండపాలెం మండల సర్వసభ్య సమావేశం ఈనెల 10 తారీఖున జరుగుతుందని మండల అధ్యక్షులు దొంతా కిరణ్ గౌడ్ ప్రకటించినప్పటికి అధికారులు కావాలనే 10 తేదీసమావేశానికి డుమ్మా కొట్టారని ఆరోపించారు .... యంపిడిఓ అధ్యక్షతన ఈ సమావేశం జరగవలసి ఉన్న ఆ యంపీడీఓనే ఉమ్మాకొట్టడంపై సభ్యులలో చర్చసాగింది , సమావేశానికి యండిఓతో పాటు అన్ని శాఖల అధికారుల డుమ్మా కొట్టారు.....ముందస్తు సమాచారంతో అన్ని పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరు అయినప్పటికి అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంతో మండల ప్రజాప్రతినిధులు విస్మయం చెందారు........ యర్రగొండపాలెం ఎంపిపి దొంతాకిరణ్ గౌడ్ మాట్లాడుతూ 10 రోజుల క్రితమే యర్రగొండపాలెం ఎంపీడీఓ మండల పరిషత్ అజెండాకు సంబంధించి సర్క్యులర్ నోటీసులు సర్పంచ్ లకు ఎంటీసీలకు పంపారని అన్నారు..ఈరోజు మండల సర్వసభ్య సమావేశానికి ఒక్క అధికారి కూడా హాజరు కాలేదని అధికారులు వస్తారని చాలా వరకు వేచి చూశామని అధికారులు కావాలనే డుమ్మా కొట్టినట్లు తెలుస్తుందని ఇక చేసేదేమీ లేక సమావేశం రద్దు పరచి ఎంపిటిసిలు,సర్పంచ్ లు అందరం కలిసి వెనుతిరిగివెల్తున్నామని అన్నారు..ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అవేదన చెందారు , . ఈ విషయం పై కలెక్టర్ తమీమ్ అన్సారీయా స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు......

# కెసిపి ఆఫీసర్స్ కాలనీలో సంక్రాంతి సంబరాలు.



మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్, వేల్పుల చిన్న గురవయ్య, (శుభోదయం న్యూస్) : .రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల మరియు కెసిపి యాజమాన్యం సంయుక్తంగా కెసిపి ఆఫీసర్స్ కాలనీలో సంక్రాంతి శుభ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సంప్రదాయమైన, అందమైన రంగవల్లికలు, ముగ్గులు వేయడం జరిగింది. ఈ పోటీలలో మొదటి



బహుమతి భ్రమరాంబికా జువెలర్స్ కన్నెగంటి భాస్కరాచారి వెండి గిన్నెను %ఎ%. శైలజ, రెండవ బహుమతి రాధికా జ్యువెలర్స్ ఉస్తేపల్లి రాంబాబు, వెండి గ్లాసును %+%. ప్రశాంతి మరియు మూడో బహుమతి శ్రీ డిజైనర్ %ఢ% బోటిక్ ప్రొప్రైటర్ గోపరపు రజిత వెండి కుంకుమ భరణి ని %ఖ%. సునీత ఇవ్వడం జరిగింది. సుమారు పది కన్సోలేషన్ బహుమతులు మరియు పాల్గొన్న ప్రతి మహిళకు ప్రత్యేక బహుమతులు అందించడం జరిగింది. అంతరించిపోతున్న సాంప్రదాయాలను తెలియజేయాలని ఉద్దేశంతో కాలేజీ విద్యార్థినిలకు కూడా ప్రత్యేక పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి ఆకర్షణమైన బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, ప్రోగ్రాం కన్వీనర్లు అన్నపురెడ్డి నాగార్జున రెడ్డి, లక్ష్మీ , సమస్థితి మహిళా మండలి అధ్యక్షురాలు సుశీల మరియు జాగృతి మహిళా మండలి సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఎం. ఆర్.ఓ కు వినతి పత్రం అందజేత

### కూటమి ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోవాలి : మేకపోతుల శ్రీనివాసరెడ్డి




మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్, వేల్పుల చిన్న గురవయ్య, ( శుభోదయం న్యూస్)సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలని సిపిఐ మాచర్ల ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం తాసిల్దార్ కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పట్టణాలలో 2 సెట్లు, పల్లెలలో 3 సెంట్ల స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రు.5 లక్షలు ఇస్తామన్న హామీని చంద్రబాబు నిలబెట్టుకోవాలన్నారు. నాటి జగన్ పాలన పై విమర్శలు గుప్పించిన చంద్రబాబు అధికారం చేపట్టాక అదే బాటను అనుసరించటంలో



అర్థం లేదన్నారు. నాడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు నోరు మెదపడం లేదో సమాధానం చెప్పాలన్నారు. జగన్ పాలనలో పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం కొండపై అన్య మతస్తుల ప్రచారం అంటూ నానా ఆర్భాటం చేసిన నేటి సీఎం చంద్రబాబు, ఇప్పుడు తొక్కిసలాటలో ఆరుగురి ప్రాణాలు పోతే ఇతర అధికారులపై నెపం నెట్టి చేతులు దులుపుకున్న వైనం చంద్రబాబాదన్నారు. అధికారులు మా మాట వినటం లేదంటూ టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు మాట్లాడిన మాటల్లో కూటమీ ప్రభుత్వం విఫలమైనట్టు తేటతెల్లమైందన్నారు. కూటమి ప్రభుత్వ మేర్పడి 7నెలలు గడుస్తున్నా హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్ ఆర్ ఓ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు, నర్రా రంగస్వామి, మంజుల లక్ష్మయ్య, చిన్న రామయోగి, మాచర్ల మంగయ్య, తలారి మరియదాసు, సీతయ్య, కొణపర్తి బ్రహ్మచారి, ఆలేటి జార్జి, మేళం దుర్గారావు, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి కుళాయిని ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు





కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):నెల్లూరు జల్లా కందుకూరు పట్టణంలోని 6వ వార్డు సుందరయ్య నగర్ కాలనీలో శుక్రవారం మంచినీటి పబ్లిక్ కుళాయిలు ప్రారంభించిన కందుకూరు ఎమ్మెల్యే శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు.గత దశాబ్ద కాలంగా సుందరయ్య నగర్ లో ఉన్న మంచి నీటి సమస్యకు ఉన్నతాధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పరిష్కారం చూపలేదని, కానీ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా సుందరయ్య నగర్ కు వచ్చిన ఇంటూరి నాగేశ్వరరావుకి స్థానిక ప్రజలు సమస్యలు చెప్పుకోగా అధికారంలోకి రాగానే మీ సమస్యకు పరిష్కారం చూపిస్తానని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక వాటర్ పైప్ లైన్ ద్వారా పబ్లిక్ కుళాయిలు ఏర్పాటు చేసి మంచినీటిని అందజేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుకి సుందరయ్య నగర్ మహిళలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుందరయ్య నగర్ లో అన్ని మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని, వర్షాకాలంలో కాలనీ నీటి ముంపుకు గురి కాకుండా ప్రత్యేక స్ట్రోమ్ వాటర్ డ్రైన్ ద్వారా నీటి మరలించి కాలనీ ముప్పుకు గురికాకుండా చేస్తానని ఎమ్మెల్యే స్థానికులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షులు అహ్మద్ బాషా, మున్సిపల్ కమిషనర్ కే అనూష , మున్సిపల్ డి.ఈ గణపతి, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, షేక్ మున్నా,తదితరులు పాల్గొన్నారు..

# నేడు సిద్ధపటం మండలంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేత



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్) : సిద్ధవటం మండల విద్యుత్ వినియోగదారులకు ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, 33 కె.వి లైన్ మరమ్మత్తుల కారణంగా, 11.01.2025 ఉదయం 09.30 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు 33/11 కేవి పెద్దపల్లి మరియు సిద్ధవటం సబ్ స్టేషన్స్ పరిధిలోని సిద్ధవటం జ్యోతి వెంకటాయపల్లి మరియు పెద్దపల్లి నేకనాపురం బాకరాపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంది. వినియోగదారులు ఇందులకు సహకరించవలసినదిగా డి ఈ ఈ సుబ్రహ్మణ్యం కోరారు.

# మాచర్ల తహసిల్దార్ గా బందెల కిరణ్ కుమార్.



మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్, వేల్పుల చిన్న గురవయ్య, ( శుభోదయం న్యూస్)- పల్నాడు జిల్లా మాచర్ల తహసిల్దార్ గా బందెల కిరణ్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు గురువారం లేటుగా జాయిన్ అయినందున పట్టణంలోని కొందరు ప్రముఖులు వ్యాపారవేత్తలు ఆయన కలవలేకపోయారు శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ సంఘాల నాయకులు పట్టణంలోని ప్రముఖులు వివిధ సేవా



సంస్థలు నడిపించేవారు పుష్పగుచ్చాలు దండలు, శాలువాలతో ఆయనను సత్కరించారు ఇప్పటివరకు ఆయన కలెక్టరేట్లో ఏవో గా విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యము అందుబాటులో ఉండి కార్యాలయానికి సంబంధించిన ప్రతి పనిని, ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ఆయన తెలియపరిచారు. అనంతరం తహసిల్దార్ బి కిరణ్ కుమార్ ను డిప్యూటీ తహసిల్దార్ బత్తుల వాణి, సిబ్బంది పుష్పగుచ్చాలతో, శాలువాలతో ఘనంగా అభినందించారు.

# చిన్న అగిరిపల్లిలో కోడిపందాల బరులను ధ్వంసం చేస్తున్న రెవిన్యూ పోలీస్ యంత్రాంగం...



నూజివీడు నియోజకవర్గం, శుభోదయం న్యూస్ : చిన్న అగిరిపల్లిలో కోడిపందాల బరులను ధ్వంసం చేసారు రెవిన్యూ పోలీస్ యంత్రాంగం....తాసిల్దార్ పీఎన్ వి ప్రసాద్, ఎస్సై శుభశేఖర్లు సిబ్బందితో ధ్వంసం పనులను పర్యవేక్షిస్తున్నారు.అగిరిపల్లి మండలంలో ని మరికొన్ని గ్రామాలలో కూడా సిద్ధం చేసిన కోడి పందాల బరులను ఒకటి రెండు రోజుల్లో పూర్తిగా ధ్వంసం చేస్తామని, కోడి పందాల నిర్వహణకు ఎటువంటి అనుమతులు లేవని, తాసిల్దార్ ప్రసాద్, ఎస్ఐ శుభ శేఖర్ లు తెలిపారు.

# సిద్ధపటంలో ఘనంగాసీతారాముల గ్రామోత్సవాలు




సిద్ధవటం మండలం విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామాల్లోని పలు దేవాలయాల్లో విశేష పూజలు జరిగాయి.శుక్రవారం మండలంలోని,ఉప్పరపల్లి,సాయి నగర్, పార్వతిపురం,వెంకటేశ్వరపురం ఆలయాల్లోని సీతా రాముల మూల విరాట్ విగ్రహాలను ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పుర వీధుల్లో గ్రామోత్సవం చేశారు.భక్తులు స్వామివారికి కాయా కర్పూరాలను సమర్పించి ముక్కులు చెల్లించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సాంబయ్య మాట్లాడుతూ పవిత్రమైన ముక్కోటి ఏకాదశి పర్వదినాన స్వామివార్ల మూలవిరాట్ విగ్రహాలకు అభిషేకాలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించే విధంగా తగు ఏర్పాట్లు చేసి గ్రామోత్సవం నిర్వహించామన్నారు.సకాలంలో వర్షాలు పడి ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో జరిగే దప్పుల కార్యక్రమం విజయవంతం చేయండి

రావినూతల కోటయ్య మాదిగ



కనిగిరి రిపోర్టర్ జి ప్రసాదరావు, (శుభోదయం న్యూస్): ఎమ్మార్పీఎస్ కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు రావినూతల కోటయ్య మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతం చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టణంలో ఉన్న దళిత వాడల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కనిగిరి నియోజకవర్గం లోని ప్రతి ఒక్క మండలం లో తను పర్యటిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క మాదిగ బిడ్డ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. మాదిగ ఉద్యోగస్తులైన, మాదిగ జర్నలిస్టులైన, మాదిగ ప్రజాప్రతినిధులైన ప్రతి ఒక్కరు లక్షలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జుటికే దానియేలు మాదిగ, వెలిగండ్ల మండల అధ్యక్షులు గూడూరు శేఖర్, సిఎస్పురం మండల అధ్యక్షులు చిట్టి బాబు మాదిగ, పీసు పల్లి ఎంఆర్పిఎస్ అధ్యక్షులు సుధీర్ మాదిగ, కనిగిరి పట్టణ అధ్యక్షులు మాసిపోగు బాబు మాదిగ, జూటికే డానియలు, యోహాను, గంగవరపు రాజేష్ మాదిగ, పామూరు గంధం భాస్కర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకై అవగాహన సదస్సులు! - జనసేన రాంబాబు



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ నెలాఖరులో కూటమి ప్రభుత్వ లక్ష్యాలలో భాగంగా పర్యావరణం పై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు జనసేన పార్టీ టంగుటూరు మండల అధ్యక్షులు కందుకూరి రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రోడ్ టాక్స్ తీసేసిందని పన్నుల మినహాయింపులు ఇచ్చిందని అలాగే సౌర విద్యుత్తుకు ప్రత్యేక సబ్సిడీ ఇస్తుందని తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే క్రమంలో భాగంగా ఈ నెలాఖరులో ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాంబాబు పేర్కొనడం జరిగింది.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది

### కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్) :ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది అని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం పాలసముద్రంలో నాసిన్ వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్ర మంత్రులుపాల్గొన్నారు.పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అకాడమిలో 74వ ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ (ఐఆర్ఎస్) పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి హాజరయ్యారు. ఆయనతో పాటు ఐఆర్ఎస్ అధికారి ఓ ఎస్ హెచ్ . అల్కేష్ ఉత్తమ్, ఐపీఎస్ నీరజ్ మిశ్రా, కలెక్టర్ చేతన్, ఎస్పీలు రత్న, రవీంద్రగుప్తా పాల్గొన్నారు.మొదటిసారిగా నాసిన్ అకాడమీకి వచ్చిన మంత్రి పరేడ్ ను పరిశీలించి, ట్రైనీ ఐపీ ఎస్ ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ట్రైనీ ఆఫీసర్లకు బంగారు పథకాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి పంకజ్ చౌదరిమాట్లాడుతూప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలోనడుస్తోందన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాలు ప్రవేశపెట్టి పేద బలహీనవర్గాల యువతి యువకులకు ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశంగా పనిచేస్తుందన్నారు. 2047 నాటికి వికసిత భారత్ ద్వారా భారతదేశ దిశా దశ నిర్దేశాన్ని మార్చడమే ముఖ్య ఉద్దేశమని పంకజ్ చౌదరి తెలిపారు. ఈ 74వ బ్యాచ్ ద్వారా ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ ద్వారా బయటికి వచ్చే ఆఫీసర్లు దేశంలోని నలుమూలల వారి సేవలను అందించడంలో పరిపూర్ణులు అవుతారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి కిక్కిరిసిన ఆలయాలు క్యూ లైన్ లలో బారులు తీరిన భక్తులు



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్):పెను కొండ పట్టణంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలో ప్రముఖ వెంకటేశ్వరస్వామి దేవాలయం నందు ఉత్తర ద్వారా దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ లలో బారులు తీరారు.



ఉదయం నుండి రాత్రి వరకు భారీగా భక్తులు కదిలి వచ్చి ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు అదేవిధంగా పట్టణంలోని పలు దేవాలయాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో దైవ దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదములు అందుకున్నారు.

## శ్రీవాసవి మాత ఊరేగింపు



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో వై పోతులయ్య (శుభోదయం న్యూస్): ముక్కోటి ఏకాదశి సందర్భంగా పెనుకొండ పట్టణంలో శ్రీ వాసవి మాత ఉత్సవ విగ్రహాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తశ్రద్ధలతో భజనలతో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి తీర్థ ప్రసాదములు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సుధాకర్ గుప్తా, నంజప్ప, సీసీ శ్రీనివాసులు, కేదార్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న టంగుటూరు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం!

టంగుటూరు మండల రిపోర్టర్ బీ- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- ఈనెల 21వ తేదీ (మంగళవారం) నాడు టంగుటూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు సంబంధిత అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా టంగుటూరు ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జగనున్న ఈ సమావేశానికి మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు శాశ్విత ఆహ్వానితులు సంబంధిత అధికార సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడం జరిగింది.

## విద్యార్థి దశ నుండే పోటీతత్వం అలవర్చుకోవాలి ట్రైనింగు కోఆర్డినేటర్ ఇందిర....



సంగెం(శుభోదయం న్యూస్ ): మండలంలోని పల్లార్ గూడ ప్రగతి హై స్కూల్ లో సర్వో దయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన బాలల పరిరక్షణ కమిటీ సమావేశం లో ముఖ్య అతిధి గా పాల్గొని ఇందిర ప్రసంగించారు.ప్రస్తుతం అన్ని రంగాలలో పిల్లలు అత్యున్నత ప్రతిభ ను కనబరుస్తున్నారని,చిన్నప్పటి నుండే వికాసం,విజ్ఞానం పెరిగే విధం గా అలవాట్లు,ఆలోచనలు ఉండాలని అన్నారు.సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా లో వచ్చే 3సంవత్సరాలలో ప్రభుత్వ,ప్రయివేట్ పాఠశాలలో విద్యార్థులను




ప్రోత్సహించే విధం గా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.విద్య మానవ అభివృద్ధి కి చాలా ముఖ్యం అని,గ్రామీణ ప్రాంతాలలో డ్రాప్ ఔట్స్ లేకుండా చూడాలని అన్నారు. సుమారు 2000మంది విద్యార్థిని,విద్యార్థుల సృజనాత్మకత ను వెలికితీయడానికి ఉపన్యాసం,వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసి,ప్రోత్సహిస్తామని తెలియజేసారు.విద్యార్థులకు సమాజం లో జరిగే అంశాల పట్ల అవగాహన కల్పించి వారిని చైతన్య పరుస్తున్నామని అన్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్ శ్రీలత ముఖ్యం గా బాలల హక్కులు,రక్షణ చట్టాలు,సహకార వ్యవస్థలు,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మొదలగు విషయాలను తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో సర్వోదయ నిర్వహించిన పోటీలో గెలుపొందిన 9మంది విద్యార్థులకు బ్యాగ్స్,పుస్తకాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ట్రైనింగ్ ప్రోగ్రామ్ మేనేజర్ కవిరాజు . కోఆర్డినేటర్ వాణి పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు మధు విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు సాంప్రదాయాలకు ప్రతీకలు -మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి -సంగెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంగరంగ వైభవంగా రంగవల్లుల పోటీలు..



(వరంగల్ స్టాప్ రిపోర్టర్)(శుభోదయం న్యూస్ ):ముగ్గుల పోటీలు సాంప్రదాయాలకు ప్రతీకలు అని,మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపాల్ కాక మాధవరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా నిర్వహించిన రంగవల్లుల పోటీలు విద్యార్థులలో ఎంతగానో ఆసక్తిని రేకెతించాయి.విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ అద్భుతమైన రంగవల్లులను రూపొందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంగెం మాజీ ఎంపిపి కళావతి హాజరై ప్రధమ,ధ్వితీయ,తృతీయ,ప్రత్యేక బహుమతులను ప్రకటించి అందజేశారు.సాంప్రదాయ కళలు,సాంస్కృతిక విలువలు,ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు ఇలా అనేక అంశాలను ఆధారంగా చేసుకుని రంగవల్లులు రూపొందించారు.ఈ పోటీల్లో విద్యార్థులు తమ మిత్రులతో కలిసి పనిచేస్తూ జట్టుగా పోటీ పడ్డారు.ఇది వారిలో సహకార స్ఫూర్తిని పెంపొందిస్తుంది అని,కళాశాల ప్రిన్సిపాల్ కాక మాధవరావు పేర్కొన్నారు.ఈ పోటీల ద్వారా విద్యార్థులలో కళాత్మక నైపుణ్యాలు పెరుగుతాయని,సామాజిక స్పృహ పెరుగుతుందని,కళాశాల సీనియర్ అధ్యాపకురాలు బండి విజయ నిర్మల విద్యార్థులను ఉద్దేశించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంధపాలకులు రాజ్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ సుధీర్ కుమార్,అధ్యాపకులు బుచ్చిరెడ్డి,అనిల్ కుమార్,పవన్ కుమార్,కుమారస్వామి, యాకసాయిలు, రాఖీ,కుమారస్వామిచిరంజీవి,మాధవి,అక్రమ్ అలీ,పద్మ,రమాదేవి, సదయ్య,శివ,లక్ష్మి,సంగీత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పిడుగురాళ్ల పట్టణంలోని జి పి రెడ్డి గ్రూప్ స్కాలర్స్ పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు











పిడుగురాళ్ల, (శుభోదయం న్యూస్) : పిడుగురాళ్ల పట్టణంలోని జి పి రెడ్డి గ్రూప్ స్కాలర్స్ పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి, సంక్రాంతి పండుగను ముందుగానే వచ్చిందన్నట్టుగా పిల్లలు పెద్దలు సాంప్రదాయ దుస్తులు ధరించి పండుగ వాతావరణం కల్పించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట కేర్ పబ్లిక్ స్కూల్ చైర్మన్, కేసరి కోటిరెడ్డి గారు హాజరై ప్రసంగించి, సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు, ముందుగా పూజా కార్యక్రమాల అనంతరం భోగి మంటలు వెలిగించి సంప్రదాయ దృష్టిలో నృత్యాలు చేస్తూ చిన్నారుల ఆటపాటలతో పాఠశాల ఆవరణం సందడిగా మారింది, ఆటల్లో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోల్లు అందరు చేసి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమాలు జిపి రెడ్డి గ్రూప్ డైరెక్టర్, జి శ్రీనివాసరెడ్డి ఎం జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి రంగవల్లుల పోటీలు




సంగెం(శుభోదయం న్యూస్ ): మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపాల్ కాక మాధవరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన రంగవల్లుల పోటీలు విద్యార్థులలో ఎంతగానో ఆసక్తిని రేకెత్తించాయి. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ అద్భుతమైన రంగవల్లులను రూపొందించారు అని ముఖ్య అతిథిగా ,రంగవల్లుల పోటీలకి న్యాయ నిర్ణేతలుగా హాజరైన సంగెం మండల మాజీ కందగట్ల కళావతి పాల్గొని ప్రథమ, ధ్వితీయ, తృతీయ, ప్రత్యేక బహుమతుల ను ప్రకటించారు.. సాంప్రదాయ కళలు, సాంస్కృతిక విలువలు, ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు ఇలా అనేక అంశాలను ఆధారంగా చేసుకుని రంగవల్లులు రూపొందించారు. ఈ పోటీల్లో విద్యార్థులు తమ మిత్రులతో కలిసి పనిచేస్తూ జట్టుగా పోటీ పడ్డారు. ఇది వారిలో సహకార స్ఫూర్తిని పెంపొందిస్తుంది అని లికళాశాల ప్రిన్సిపాల్ కాక మాధవరావు పేర్కొన్నారు.ఈ పోటీల ద్వారా విద్యార్థులలో కళాత్మక నైపుణ్యాలు పెరుగుతాయి, సామాజిక స్పృహ పెరుగుతుంది అని కళాశాల సీనియర్ అధ్యాపకురాలు బండి. విజయ నిర్మల విద్యార్థులను ఉద్దేశించి కొనియాడారు.ఈకార్యక్రమంలో కళాశాల గ్రంధపాలకులు రాజ్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ సుధీర్ కుమార్,అధ్యాపకులు బుచ్చిరెడ్డి,అనిల్ కుమార్,పవన్ కుమార్,కుమారస్వామి, యాకసాయిలు,రాఖీ,కుమారస్వామి చిరంజీవి,మాధవి,అక్రమ్ అలీ, పద్మ, రమాదేవి, సదయ్య, శివ,లక్ష్మి, సంగీత,విద్యార్తిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



వలిగొండ మండల రిపోర్టర్ వెంకటరెడ్డి (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి%ు%సభ్యులు తెలిపారు. ఎజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ ఆడపడుచులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు. ఈ ముగ్గుల పోటీలు ఆదివారం ఉదయం నుండి ప్రారంభించడం జరుగుతుందని ముగ్గులను పరిశీలించి అక్కడే విజేతలకు బహుమతి ఇవ్వడం జరుగుతుందని ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. మొదటి బహుమతిగా 2016/- రూపాయలు రెండో బహుమతిగా 1016/- మూడో బహుమతి నుండి ఆరవ బహుమతి వరకు చీరలు బహుమతులుగా ఇవ్వబడును. అదేవిధంగా ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ఉంటుందని ఎజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో గ్రామంలోని ఆడపడుచులు అందరూ పాల్గొని ఈ ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు కోరారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ స్వామివారు ఉత్తర ద్వారంగా దర్శనమిచ్చారు

### -దర్శించుకున్న తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి






వలిగొండ మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వెంకటాపురం నందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు శ్రీ స్వామి వారు ఉత్తర ద్వారంగా దర్శనమిచ్చారు ఈ ప్రత్యేక పర్వదినంన వలిగొండ మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి కానుకలు సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు,ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ధర్మకర్థలు గుండు జగన్ మోహన్ రెడ్డి, అరూర్ వెంకటేష్, కొడితాల కరుణాకర్,అర్చక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గేమ్ చేంజర్ చిత్రం రిలీజ్ సందర్భంగా ఘనంగా వేడుకలు

## రామగుండం రామ్ చరణ్ యువత జనరల్ సెక్రెటరీ అఖిల్ చెర్రీ ఆధ్వర్యంలో




గోదావరిఖనిటౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) గోదావరిఖని శ్రీనివాస థియేటర్ లో శుక్రవారం రోజున గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గేమ్ చేంజర్ చిత్రం రిలీజ్ సందర్భంగా రామగుండం రామ్ చరణ్ యువత జనరల్ సెక్రటరీ అఖిల్ చెర్రీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి, స్థానిక శ్రీనివాస థియేటర్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్ల రమేష్ హాజరై కేక్ కట్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో అభిమాన సంఘం జిల్లా మరియు కార్పొరేషన్ అధ్యక్షులు మారుతి, అడప సాయి కిరణ్, వెంకటేష్, నగేష్, అభి, కృష్ణ, తదితరులు పాల్గొని రామ్ చరణ్ చిత్ర పటానికి పాలాభిషేకం మరియు పుల మాల వేసి అభిమానాన్ని చాటుకున్నారు.

## మల్లంపేటలో ఘనంగా ఏకాదశి పూజలు



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, శుభోదయం న్యూస్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా మల్లంపేట రామాలయంలో శుక్రవారం ఉత్తరద్వార దర్శనం ఏర్పాటు చేయడం జరిగింది.ఈకార్యక్రమానికి మాజీ ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవనంద స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.స్కూల్ పిల్లలకి విరామం సమయంలో ప్రత్యేక దర్శనం,ప్రసాదాలు అందజేశారు.ఈసందర్భంగా ఆలయ కమ్మిటీ సభ్యులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఏడుపాయల లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు



పాపన్నపేట,మండల రిపోర్టర్ రవి,శుభోదయం న్యూస్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఏడుపాయల దేవస్థానం వద్ద పాపన్నపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం రాజగోపురం ముందు కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్ మాట్లాడుతూ వన దుర్గ మాత ఆశీస్సులతో మైనంపల్లి



హనుమంతరావు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మెదక్ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంతప్ప, సతీష్, రమేష్ గౌడ్, మల్లప్ప వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రేమ్ రాథోడ్ భరత్ గౌడ్ విటల్ లక్ష్మణ్ చోటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు...



పాపన్నపేట,మండల రిపోర్టర్ రవి,(శుభోదయం న్యూస్ ): విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయవలసిన అవసరం ఉందని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా అన్నారు.. శుక్రవారం నాడు మండల కేంద్రమైన పాపన్నపేట లో ని శ్రీవిద్య పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.. బాలికలు రంగవల్లులు పోటీలు నిర్వహించగా బాలురకు గాలిపటాలు ఎగురవేశారు... పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## ఎఫ్ ఎస్ సి ఎ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ క్రీడా పోటీలు



వలిగొండ మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్ ):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎఫ్ఎస్ సి ఎం యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆదివారం రెండు రోజులు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఎఫ్ ఎస్ సి ఏ యువజన సంఘం అధ్యక్షుడు కొండూరు బాలరాజు తెలిపారు. శనివారం రోజు ఉదయం 10.00 గంటలకు ముగ్గుల పోటీలు ఆదివారం రోజు వాలీబాల్ క్రీడ పోటీలు నిర్వహించ బడునని ఆయన తెలిపారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 4016/- రూపాయలు ద్వితీయ 3016/- రూపాయలు తృతీయ బహుమతిగా 2016/-రూపాయలు కన్సోలేషన్ బహుమతిగా 1016/- అదేవిధంగా వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 5016/- రూపాయలు ద్వితీయ బహుమతిగా 3016/- రూపాయలు అందించబడునని ఆయన తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే వారు ఈ కింది ఫోన్ నెంబర్ల కు 9948640071, 9985042701, 9849603602 ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని ఎఫ్ ఎస్ సి ఐ యువజన సంఘం అధ్యక్షులు, సభ్యులు తెలిపారు.

## గురుకుల కళాశాలలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకొని పరీక్షలు రాయాలి

### రామగుండం గురుకుల కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మాధవి, పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) రాష్ట్రంలోని గురుకుల కళాశాలలో ప్రవేశాలకు విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకొని ఎంట్రెన్స్ టెస్ట్‌లు రాయాలని రామగుండం గురుకుల కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మాధవి, పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025%-%26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బిసి, జనరల్ విభాగాల్లో గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతిలో ఖాళీల కొరకు ప్రవేశాలు, టిజిఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్ గౌలిదొడ్డి అలుగునూరు సిఇఓలలో 9వ తరగతి ప్రవేశాలు, టిజిఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్ ఖమ్మం పరిగి ఎస్ఇఓలలో 8వ తరగతి ప్రవేశాలు, టిజిఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్ మల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీ వరకు దరఖాస్తునకు చివరి తేదీ అని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి 23వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అప్లై చేసుకునే విద్యార్థులు కులం సర్టిఫికేట్ నెంబర్, ఆదాయం సర్టిఫికేట్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, బర్త్ సర్టిఫికేట్, ఫోటోతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎవరి సౌకర్యానికి అనుగుణంగా వారు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని గురుకులాల్లో నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆహార పదార్థాలు, అన్ని రకాల మౌళిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, పిల్లలకు చక్కటి వసతులు ఏర్పాటు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, సీతక్కకు, గురుకుల సౌకర్యాల కోసం కృషి చేస్తున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణకు, గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణికి, శాసన సభ్యులు మక్కాన్‌సింగ్‌కు, కవ్వంపల్లి సత్యనారాయణకు, విజయ రమణా రావుకు, గడ్డం వివేక్‌కు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు, గడ్డం వినోద్‌కు, సత్యంకు, అభివృద్ధికి కృషి చేస్తున్న శాసన సభ్యులందరికీ, ప్రజాప్రతినిధులకు, గురుకులాల అధికారులకు ప్రతీ ఒక్కరికి పేరుపేరునా రామగుండం గురుకుల కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మాధవి, పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్ కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సమాచారాన్ని ప్రజలందరికీ చేరేలా చేసి గురుకులాల్లో దరఖాస్తు చేసుకోవడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని, ప్రజలందరికీ సమాచారం చేరేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపల్ తేజశ్విని, జెవిపి రజిత, ఉపాధ్యాయులు పావని, రజిత, ఇందిరా, శ్రీదేవి, స్వప్న, సుమలత, ఉపాధ్యాయ బృందంతోపాటు పేరంట్స్ కమిటీ నాయకులు బాదె క్రాంతి కుమార్, దుర్గం మురళీధర్, సంకె సతీష్, రాజేశ్వర్ రావు, శేఖర్, కన్నం సంపత్, భాగ్యలక్ష్మి, తిరుమల, మాధవి, పేరంట్స్ పాల్గొన్నారు.

## రామాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు



మోత్కూర్ మండల రిపోర్టర్ పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్ ):యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలోని శుక్రవారం ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించారు. ఉదయం 5.గంటల నుంచి భక్తులకు ఉత్తర ద్వారా సీతారామచంద్రస్వామి దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో. గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్ బండ యాదగిరి యాస నర్సిరెడ్డి. బోడిగ మచ్చగిరి. కొంపెల్లి అంజయ్య.బిక్షం. ఇద్దయ్య.తదితరులు పాల్గొన్నారు

## సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన ఓపెన్ టు ఆల్ క్రీడా పోటీలు

### ముఖ్య అతిథులుగా హాజరైన అదనపు ఎస్పీ సంజీవ రావు ,నియోజకవర్గ నాయకులు, అధికారులు



గుమ్మడిదల(శుభోదయం న్యూస్ ):స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఓపెన్ టు ఆల్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు ఎస్పీ సంజీవ రావు నియోజవర్గ స్థాయి నాయకులు, అధికారులు ట్రస్ట్ సభ్యులు, యువజన సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు క్రీడాకారుల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, మండల తహసీల్దార్ గంగా భవాని, ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి, ఎంపిడిఓ ఉమాదేవి, ట్రస్ట్ వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్





రెడ్డి, ట్రస్ట్ ముఖ్య సభ్యులు చిమ్ముల నరసింహ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి లు కోలన్ బల్ రెడ్డి, కుమార్ గౌడ్, యువజన సంఘాల నాయకుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేశం గౌడ్, మంద భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య,ఉదయ్ కుమార్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, జిన్నారం మండల అధ్యక్షుడు నాయకోటి రాజేష్, మొగులయ్య మద్దుల బాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి,గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు యువజన సంఘం నాయకులు స్థానిక ప్రజలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం మండలం ఎమ్మార్వో కి బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు భవాని శ్రీనివాస్ వినతి పత్రం



జిన్నారం, (శుభోదయం న్యూస్): జిన్నారం మండలం ఎమ్మార్వోకి వినతి పత్రం జిన్నారం మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు భవాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ రైతులకు దొంగ హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నేడు రైతులను నిలువెత్తు మోసం చేస్తుంది రైతులకు రైతు భరోసా 15వేల రూపాయలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరు 12 వేల రూపాయల ఇస్తామని చెప్తున్నాడు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తా ఎలాంటి షరతులు లేకుండా చేస్తానని చెప్పినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని దొంగ హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి ఓటుకు నోటు దొంగ మరి నేడు 50% పూర్తికాలే రెండు లక్షల రుణమాఫీ తక్షణమే రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని బిజెపి నాయకులు ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లెపల్లి రాజేందర్ రెడ్డి, నాయకులు జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వి రాజిరెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అంజిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పి మధుసూదన్ రెడ్డి, జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు దోమడుగు రమేష్,చింతల యాదగిరి, మండల ఉపాధ్యక్షులు పూదూరి సుధాకర్,బూత్ అధ్యక్షులు బుక్క బిక్షపతి,ప్రవీణ్, వీరేష్, కె నర్సింలు,మల్లేష్,అశోక్, దుర్గేష్,బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసిన ప్రిథ్వీరాజ్



పటాన్చెరు (శుభోదయం న్యూస్ ):వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని, బీఆర్ఎస్ యువనేత ప్రిథ్వీరాజ్ పటాన్చెరు పట్టణంలోని ఆల్విన్ కాలనీలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి ఉత్తర ద్వార దర్శనంతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలంతా



సుఖసంతోషాలతో జీవించేలా స్వామివారిని ప్రార్థించారు. అనంతరం పటాన్చెరు పట్టణంలోని జేపీ కాలనీలో సీసాల రాజు ఇంటి వద్ద నిర్వహించిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. కళ్యాణోత్సవాన్ని తిలకించి, భక్తులతో కలసి వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసాల రాజు ప్రిథ్వీరాజ్ కి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## రాష్ట్ర ప్రజలందరి పై శ్రీ వారి ఆశీస్సులుండాలి నీలం మధు ముదిరాజ్

### శ్రీ రంగాపురం రంగనాయక స్వామి వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్న నీలం మధు శ్రీ రంగసముద్రం రిజర్వాయర్,ఆలయ ప్రాంగణంలోని మ్యూజియం సందర్శన



పటాన్చెరు(శుభోదయం న్యూస్ ):ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ శాంతులతో వర్ధిల్లాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా శ్రీ రంగాపురం మండల కేంద్రంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఉత్తర ద్వారం ద్వారా రంగ నాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికారు. నీలం మధు మాట్లాడుతూ విష్ణుమూర్తిని దర్శించుకోవడానికి వైకుంఠానికి తరలి వెళ్లిన ముక్కోటి దేవతలతో



కలిసి స్వామి భూలోకానికి వచ్చే శుభ సందర్భాన్ని ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారన్నారు . వైకుంఠ ఏకాదశి పరమ పవిత్రమైన ఈ రోజున ఉత్తర ద్వారా దర్శనంతో స్వామివారిని దర్శించుకుంటే జన్మజన్మల పాపాలు తొలగిపోయి పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయని భక్తులు విశ్వసిస్తారని తెలిపారు. ఆ దేవదేవుడు ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉండి రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శ్రీ రంగ నాయక ఆలయ ప్రాంగణంతో పాటు ఆలయం చుట్టు ఉన్న రంగసముద్రం కొలను చూడమచ్చటగా ఉందన్నారు. దేవాలయ నిర్మాణలతో పాటు ఆలయాల అభివృద్ధికి సహకరించే విషయంలో తానెప్పుడూ ముందుంటానన్నారు. అనంతరం శ్రీ రంగ సముద్రం తో పాటు రిజర్వాయర్ ను, మ్యూజియం ను వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో డా,,పగిడాల శ్రీనివాస్, చొప్పరి వెంకటయ్య,నరేష్, పి వెంకటయ్య, ఎం రఘు,ఆంజనేయులు,మూర్తి,కృష్ణయ్య,బిసన్న,కృష్ణ, ఈశ్వరయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరు పట్టణంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఈర్ల రాజు ముదిరాజ్



పటాన్చెరు (శుభోదయం న్యూస్ ):పటాన్ చెరువులో పట్టణంలో సీసల రాజు ముదిరాజ్ వైకుంఠ ఏకాదశి నీ పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర కళ్యాణోత్సవం నిర్వహించరు.ఈ యొక్క కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీర్థప్రసాదాలు తీసుకో అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నే రాములు ముదిరాజ్, కొడకంచి యాదయ్య ముదిరాజ్,మాణిక్యం,బి ప్రశాంత్ రెడ్డి, నాయి కోటి మహేందర్, స్వామి వారి భక్తులుతదితరులు పాల్గొన్నారు.

## కొడకంచిలో శ్రీ ఆదినారాయణ స్వామి ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### విష్ణుమూర్తి అవతారంలో స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు.."



జిన్నారం(శుభోదయం న్యూస్ ):సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో వెయ్యేల చరిత్ర కలిగిన ఆలయం శ్రీ శ్రీదేవి భూదేవి సమేత ఆదినారాయణ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు జరిగాయి. తెల్లవారుజాము నుండే అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. స్వామివారు ఉత్తర ద్వారం నుంచి దర్శనం వైకుంఠ ఏకాదశి సందర్భంగా దర్శనమిచ్చారు. ఈరోజు విష్ణువుని దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం, అలాగే తెలంగాణ కంచిగా పేర్కొన్న బంగారు బల్లులను దర్శించుకున్నారు అనంతరం స్వామివారి పల్లకి సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నారాయణచారి ఆలయ కమిటీ చైర్మన్ అల్లాణి రామోజీరావు, అల్లాణి విక్రమాదిత్య, తాజా మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ ఆర్ ఎస్) దరఖాస్తుల పరిష్కారానికి ఆఖరి గడువు మార్చి 31

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పెద్దపెల్లి జిల్లా జె అరుణశ్రీ



గోదావరిఖని టౌన్ రిపోర్టర్ సురేష్,(శుభోదయం న్యూస్) లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ( ఎల్ ఆర్ ఎస్ ) ధరఖాస్తుల పరిష్కారానికి మార్చి 31 , 2025 ఆఖరి గడువుగా నిర్ణయించిన నేపథ్యంలో 2020 సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ధరఖాస్తు చేసుకున్న వారు వెంటనే మున్సిపల్ కార్యాలయం లోని పట్టణ ప్రణాళికా విభాగాల్లో సంప్రదించి నిర్ణీత రుసు%శీ% , అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి స్థలాలను క్రమబద్దీకరించుకోవాలని కోరుతున్నాము. గడువు తేదీ ముగిసే లోపు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి అవసరమైన డాక్యుమెంట్ లు సమర్పిస్తే స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్ననాటి విలువపై 14 శాతం మొత్తాన్ని రుసుం గా చెల్లిస్తే సరిపోతుంది. అదే గడువు తేదీ దాటిన పక్షంలో అప్పటి తాజా మార్కెట్ విలువ ప్రకారం ఎక్కువ రుసుం చెల్లించాల్సి వస్తుంది. కాబట్టి రామగుండం , పెద్దపల్లి , సుల్తానాబాద్ , మంథని మునిసిపాలిటీలలో ఇదివరకు ఈ పథకానికి ధరఖాస్తు చేసుకున్నవారు ఎంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.

## సముద్ర ఎంటర్ప్రైసెస్ ప్రారంభోత్సవ కార్యక్రమం





,కుత్బుల్లాపూర్ (శుభోదయం న్యూస్ ):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ హైటెన్షన్ రోడ్ లో నాగరాజు మరియు హేమంత్ నూతనంగా ఏర్పాటు చేసిన సముద్ర ఎంటర్ప్రైసెస్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి సముద్ర ఎంటర్ప్రైసెస్ ని ప్రారంభించిన మల్కాజ్గిరి బీజేపీ పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ మరియు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో మాణిక్ రెడ్డి,మైపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,చంద్రా రెడ్డి,నార్లకంటి దుర్గయ్య,శ్రావణ్,నర్సింహా,శివ తదితరులు పాల్గొన్నారు.

## నల్లమడుగు తండాలో జనసురక్ష క్యాంపు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- లింగంపేట మండలంలోని నల్లమడుగు తాండ లో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో జనసురక్ష క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హాజరు కావడం జరిగింది.అనంతరం కామారెడ్డి జిల్లా లీడ్ డిస్టిక్ మేనేజర్ఎల్ డి ఎం రవికాంత్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలందరూ,మనం సంపాదించే సంపాదనలో కొంత మొత్తాన్ని, మన మరియు మన పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయాలని, ప్రైవేటు పెట్టుబడి సంస్థలలో కాకుండా, బ్యాంకులలో పొదుపు చేయాలని, బ్యాంకులలో పొదుపు చేయాలంటే మనకు బ్యాంకు ఖాతా ఉండాలని మన ఖాతాను మనం సక్రమంగా వాడినట్లయితే బ్యాంకు నుండి మనం సూక్ష్మ రుణాలను పొందవచ్చని, వీటి ద్వారా మన కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవచ్చు ,వీటితోపాటు మనకు ఏటీఎం వాడకం గురించి అందరూ తెలుసుకోవాలని, మరియు ప్రజా ప్రయోజత పథకాలైనా పిఎంఎస్బివై,పి ఎంజెజెబివై అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవటం, ద్వారా మనం ఉన్నా లేకున్నా మన కుటుంబానికి ఒక ఆర్థిక భరోసాగా ఉంటాయి. బ్యాంకులలో అందించేటటువంటి సేవలపై అవగాహన కలిగించేందుకు,లింగంపేట,ఎల్లారెడ్డి,నాగిరెడ్డిపేట మండలాలలో, సీఎఫ్ ఎల్ కౌన్సిలర్లు మన్నె కృష్ణ,లక్ష్మణ్ లు పనిచేస్తున్నారు, వీటితోపాటు సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,అనవసరమైనటువంటి లింకులను ఓపెన్ చేయొద్దని, మరియు ఓటీపీలను ఎవరితో చెప్పకూడదని, తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ర వీందర్,గ్రామ ప్రజలుగణేష్,దేవిసింగ్,మోహన్,జవహర్లాల్,చందర్,తదితరులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులమహిళా డిగ్రీ కళాశాల నందు ముగ్గుల పోటీలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు సంక్రాంతి పండగను పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలను ఎన్. ఎస్. ఎస్. మరియు కల్చరల్ కమిటీ వారి సమక్షం లో నిర్వహించడం జరిగింది. విద్యార్థులు అందరు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, వివిధ రకాల రంగులతో రంగవల్లులు వేశారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్స్ మీనా, శ్రావణి మరియు కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ సింధూర, సభ్యులు వనమాల, నేహా, రచన,ఎన్. ఎస్. ఎస్. కోఆర్డినేటర్ చంద్రకళ, సభ్యులు నవనీత, వాణి తో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు. మరియు ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది.

## తెలంగాణ రాష్ట్ర జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ - 2025



హైదరాబాద్, శుభోదయం న్యూస్ : జనవరి 4, 5 తేదీల్లో హైదరాబాద్లోని గోచిబౌలి స్టేడియంలో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ - 2025లో చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ శ్రీమతి ఎం. భవాని 5%ఖవీ% రన్ ఈవెంట్లో ద్వితీయ స్థానం, 400 మీటర్ల రన్ ఈవెంట్లో ద్వితీయ స్థానం, 800 మీటర్ల రన్ ఈవెంట్లో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన సర్యక్రమంలో చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు ఆమె విజయాలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ, ఈ 5కె రన్లో విజేతగా నిలిచినందుకు నేను సంతోషంగా వుంది అన్నారు. నా ప్రయాణంలో, వయస్సు అనేది ఒక సంఖ్య మాత్రమే అని నేను ఎప్పుడూ నమ్ముతున్నాను-మనలోని అభిరుచి నిజంగా మన పరిమితులను నిర్వచిస్తుంది. ఈ ఈవెంట్ కోసం శిక్షణ కేవలం శారీరక ఓర్పు గురించి మాత్రమే కాకుండా మానసిక బలం మరియు గ్రహించిన సరిహద్దులను దాటి ముందుకు సాగడం.



ఈ సాఫల్యం ఇతరులకు వారి వయస్సుతో సంబంధం లేకుండా, వారి లక్ష్యాలను కొనసాగించడానికి, చురుకుగా ఉండటానికి మరియు వారి సామర్థ్యాన్ని విశ్వసించకుండా ఉండటానికి ప్రేరేపిస్తుంది. నిర్వాహకులకు, తోటి పార్టిసిపెంట్లకు మరియు నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఇటువంటి సంఘటనల ద్వారా సంకల్పం మరియు సమాజ స్ఫూర్తిని జరుపుకోవడం కొనసాగిద్దాం!" అని అన్నారు ప్రిన్సిపాల్ సివి నరసింహులు మాట్లాడుతూ ఈ ఘనత కేవలం రేసులో గెలుపొందడమేనని అన్నారు. ఇది స్థితిస్థాపకత, స్థిరత్వం మరియు ఆరోగ్యకరమైన మరియు చురుకైన జీవనశైలిని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతకు నిదర్శనం. ఇది శారీరక మరియు మానసిక శ్రేయస్సుపై దృష్టి పెట్టమని మనల్ని ప్రోత్సహిస్తుంది, శ్రేష్ఠతను కొనసాగించడానికి ఇది ఎప్పుడూ ఆలస్యం కాదని గుర్తుచేస్తుంది. కళాశాల పి ఆర్ ఓ డా. జి ఎన్ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ అసాధారణమైన విన్యాసానికి శ్రీమతి భవానీకి మనమందరం పెద్ద ఎత్తున చప్పట్లు కొడదాం అని అన్నారు.

## హష్‌మనీ కేసు..సుప్రీంకోర్టులో ట్రంప్‌కు నిరాశ



వాషింగ్టన్: హష్‌మనీ కేసులో అమెరికా కు కాబోయే అధ్యక్షుడు ట్రంప్ నకు సుప్రీంకోర్టులో నిరాశే ఎదురైంది. ఈ కేసులో జనవరి 20వ తేదీ వరకు తనకు శిక్ష విధింపును ఆపాలని ట్రంప్ చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ట్రంప్ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. న్యూయార్క్ హష్‌మనీ కేసులో తనకు జడ్జి శిక్ష విధించకుండా ఉత్తర్వులు ఇవ్వాలని.. అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్బంగా ముగ్గురు లిబరల్ న్యాయమూర్తులు ధర్మసనం.. ట్రంప్ అభ్యర్థనలను తిరస్కరించింది. ఇదే సమయంలో అధ్యక్షుడిగా ఎన్నికైన వారి బాధ్యతలపై శిక్ష విధించే భారం సాపేక్షంగా అసంబద్ధమైనది అంటూ ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది. దీంతో, ట్రంప్‌కు నిరాశే ఎదురైంది. ఈ నేపథ్యంలో శిక్ష ఖరారై శ్వేతసౌధంలోకి అడుగుపెట్టే తొలి అధ్యక్షుడిగా ట్రంప్ నిలిచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పుపై ట్రంప్ స్పందించారు. తాజాగా మార్-ఎ-లాగోలో ట్రంప్ మాట్లాడుతూ.. కోర్టు తీర్పును నేను గౌరవిస్తున్నాను. ఇది రికార్డు స్థాయిలో ఎన్నికల్లో గెలిచిన రిపబ్లికన్ అభ్యర్థిపై జరిగిన దాడి. డెమోక్రాట్స్ ఎన్నికలు జరగకుండా ఆపడానికి చేసిన ప్లాన్ ఇది. వారు గెలిచే అవకాశం లేకపోవడంతో ఎదుటి వారిని తీవ్రంగా హింసించడానికి ప్రయత్నించారు అంటూ కామెంట్స్ చేశారు. ఇదిలా ఉండగా.. స్టార్మీ డానియల్స్‌తో ట్రంప్ గతంలో ఏకాంతంగా గడిపారనే ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. 2016 అధ్యక్ష ఎన్నికల సమయంలో దీనిపై ఆమె నోరు విప్పకుండా ఉండేందుకు ట్రంప్ తన న్యాయవాది ద్వారా ఆమెకు 1.30 లక్షల డాలర్ల హష్‌మనీని ఇచ్చారంటూ ఆరోపణలు వచ్చాయి. ప్రచార కార్యక్రమాల కోసం అందిన విరాళాల నుంచి ఆ మొత్తాన్ని ఖర్చు చేశారని ట్రంప్ అభియోగాలు కూడా ఉన్నాయి. అందుకోసం రికార్డులన్నింటినీ తారుమారు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై ఇటీవల న్యూయార్క్ న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ క్రమంలో విచారణ అనంతరం.. న్యాయమూర్తి జస్టిస్ హవాన్ మర్చన్.. ట్రంప్‌నకు జనవరి 10న శిక్ష విధిస్తానని ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఆయన జైలు శిక్ష అనుభవించాల్సిన అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇదే సమయంలో ట్రంప్ జరిమానా కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా 'అన్‌కండిషనల్ డిశ్చార్జ్'ని అమలు చేస్తామన్నారు. శిక్ష విధించే రోజు ఆయన వ్యక్తిగతంగా లేదా వర్చువల్‌గా కోర్టులో హాజరయ్యేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పుకొచ్చారు. దీంతో?, నేడు ఉదయం 9:30 గంటలకు ట్రంప్.. కోర్టుకు వర్చువల్‌గా హాజరుకానున్నారు.

## స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నాం



గుంటూరు : స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శుక్రవారం నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) , క్యాపిటల్ జోన్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహిస్తున్న 16వ నారెడ్కో ప్రోపర్టీ షో ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేశారు. ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సభా వేదికపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారని విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామన్నారు. కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారిందని విమర్శించారు. ప్రజలు తమను నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం కట్టబెట్టారని, అధికారంలోకి రాగానే రాష్ట్ర పున: నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ప్రధాని మోడీ విశాఖకు వచ్చి రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చెప్పారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళు తోందన్నారు. నిర్మాణ రంగం అభివఅద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఈ రంగంపై 34 లక్షల మంది ఆధారపడి ఉన్నారని చెప్పారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చామన్నారు. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు. వైసిపి పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతిందన్నారు. అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయని, వైసిపి ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి ముఖ్య కారణం అని ఆరోపించారు. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. గత ప్రభుత్వ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని కొంతమంది నష్టపోయారని అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నామన్నారు. తాము వచ్చాక రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామని తెలిపారు. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ లక్ష్యం అని చంద్రబాబు అన్నారు.

## "తప్పు జరిగితే అది మా అందరి సమష్టి బాధ్యత"



పిఠాపురం (కాకినాడ) : "తప్పు జరిగితే అది మా అందరి సమష్టి బాధ్యత" అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. శుక్రవారం ఉదయం పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా పిఠాపురం మండలం కుమారపురంలో కృష్ణుడు గుడి వద్ద యాతం నాగేశ్వరరావు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించిన మినీ గోకులంను ప్రారంభించారు. అనంతరం పవన్ మాట్లాడుతూ. గత ప్రభుత్వం స్కామ్‌ల్లో రికార్డు సృష్టించిందని విమర్శించారు. శమ ఉన్న చోటే పెట్టుబడులు వస్తాయని, రైతుల ఆదాయం రెట్టింపయ్యేలా ఆలోచనలు చేస్తున్నామని అన్నారు. 'తప్పు జరిగితే అది మా అందరి సమష్టి బాధ్యత' అన్నారు. అందుకే తిరుపతి ఘటనపై క్షమాపణ కోరానన్నారు. ఉద్యోగి, అధికారి.. ఎవరైనా వారి బాధ్యతలు సరిగా నిర్వర్తించాలని చెప్పారు. గత ప్రభుత్వంలో అలవాటుపడి కొందరు పనిచేయడం మానేశారని ఆరోపించారు. న్యాయం అందరికీ జరిగేలా చూడటం ముఖ్యమన్నారు. తప్పు చేస్తే తనను కూడా శిక్షించాలని చెప్పానని పవన్ అన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం ఎన్నికల కమిషన్ (ఇసి) నోటిఫికేషన్ విడుదల చేసింది. నేటి నుండి నామినేషన్ల స్వీకరించనున్నట్లు ప్రకటించింది. ఈ నెల 17వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరిస్తారని తెలిపింది. 18న నామినేషన్ల పరిశీలన, ఈ నెల 20 వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగనుంది. 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుంది. 8వ తేదీన కౌంటింగ్ చేపట్టనున్నారు. ఢిల్లీలో మొత్తం 1.55 కోట్ల ఓటర్లు ఉన్నారని, వీరిలో 83.49 లక్షల పురుష ఓటర్లు, 71.74 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని ఇసి వెల్లడించింది. 25.89 లక్షల మంది యువ ఓటర్లు ఉన్నట్లు తెలిపింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం 13,033 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటికే ఆప్ పూర్తి అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. 29 మంది అభ్యర్థులతో బిజెపి తొలి జాబితా విడుదల చేసింది. మిగిలిన 41స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి వుంది.

# ఓ మై గాడ్.. అణు బాంబు పడిందా



ఈ భూమ్మీద అత్యంత విలాసవంతమైన ప్రాంతాల్లో అదొకటి. సినీ ప్రముఖులు, ధనవంతులకు నెలవుగా ఉండేదది. అలాంటి ప్రాంతం మరుభూమిగా మారింది. ఎటు చూసినా.. కార్చిచ్చు, దాని ధాటికి పూర్తిగా దగ్ధమై బూడిద మిగిలిన దృశ్యాలే కనిపిస్తున్నాయి. కాలిఫోర్నియా చరిత్రలోనే అత్యంత భారీ నష్టం కలగజేసిన కార్చిచ్చుగా ఇది మిగిలిపోనుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇప్పటిదాకా సుమారు రూ.12లక్షల కోట్ల నష్టం వాటిల్లి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. మునుముందు ఇది ఇంకా పెరగవచ్చని చెబుతున్నారు. అమెరికాలోనే అత్యంత ఖరీదైన గృహాలు ఇక్కడ ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. ఇప్పటిదాకా 9,000 నిర్మాణాలు కాలిబూడిదయ్యాయి. ఒక్క ఫసిఫిక్ పాలిసాడ్స్‌లోనే 5,300 నిర్మాణాలు దగ్ధమయ్యాయి. అంటోనీ హొూప్‌కిన్స్, పారిస్‌హిల్టన్, బిల్లీ క్రిస్టల్ లాంటి ప్రముఖుల ఇళ్లు ఇందులో ఉన్నాయి. ఇప్పటిదాకా దాదాపు రెండు లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు ప్రకటించారు. తాజాగా.. గురువారం మరోసారి మంటలు చెలరేగాయి. దీంతో నేషనల్ గార్డ్ ను రంగంలోకి దించాల్సి వచ్చింది. కార్చిచ్చు తర్వాతి దృశ్యాలు భయానకంగా ఉన్నాయి. ఇక్కడ అణు బాంబు పడిందా? అనే రీతిలో పరిస్థితి ఉందని లాస్ ఏంజెల్స్ కౌంటీ షరీ రాబర్ట్ లూనా అభిప్రాయపడ్డారు. శాటిలైట్ చిత్రాలు ఆ పరిస్థితిని తలపిస్తున్నాయన్నారు. తీవ్రమైన పెనుగాలుల కారణంగా మంటలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. దీనికి తోడు సరిపడా నీరు లేకపోవడంతో మంటలను ఆర్పడం కష్టతరంగా మారుతోంది.

పసిఫిక్ పాలిసాడ్స్‌లో 19 వేల ఎకరాలు,
ఈటౌన్ ఫైర్ 13,600 ఎకరాలు,
అల్టాడెనాలో 13వేల ఎకరాలు,
కెన్నెత్ 791 ఎకరాలు,
సన్‌సెట్ 60 ఎకరాలు,
హుర్స్ట్ 855 లో ఎకరాలు బూడిదయ్యాయి.

ఇక ఆల్టడెనా ప్రాంతంలో 83 సంవత్సరాల వృద్ధుడు ఈ కార్చిచ్చులో ప్రాణాలు కోల్పోయారు. దీంతో మృతుల సంఖ్య పెరిగింది. ఇప్పటిదాకా ఏడుగురు చనిపోయినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ.. కార్చిచ్చు తీవ్ర దృష్ట్యా ఆ సంఖ్యే ఎక్కువే ఉంటుందనే అంచనాలు ఉన్నాయి. కార్చిచ్చు ధాటికి మరోపక్క మూగజీవాలు మరణిస్తున్నాయి. ఇళ్లను ఖాళీ చేస్తూ వెళ్తున్న వాళ్లు.. తమ వెంట పెంపుడు జంతువులను కూడా తీసుకెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాకు చేరుతున్నాయి.

### దొంగతనాలు.. కర్ఫ్యూ విధింపు

విలువైన వస్తువుల కంటే తమ ప్రాణాలు ముఖ్యమనుకుంటూ కట్టుబట్టలతో జనాలు అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు. . అయితే.. ఇదే అదనుగా ముఠాలు చెలరేగిపోతున్నాయి. ఆ ఇళ్లల్లో విలువైన వస్తువులను దొంగలు దోచుకుంటున్నాయి. తాజాగా అక్కడి షరీఫ్ డిపార్ట్‌మెంట్ 20మంది లూటర్లను అరెస్టు చేసినట్లు ప్రకటించారు. అయితే ఇది ఇలాగే కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించి పహారా కాస్తున్నారు. సంక్షోభ సమయంలో దోచుకుకోవాలనే ఆలోచనలు రావడం సిగ్గుచేటు అని అక్కడి పోలీస్ అధికారి ఒకరు ప్రకటించారు.

### ఇంకా ఎక్కువే..

అక్యూవెదర్ అంచనాల ప్రకారం.. నష్టం 150 బిలియన్ డాలర్లు (సుమారు రూ.12లక్షల కోట్లు)గా ఉండొచ్చని తెలుస్తోంది. ఈ సంస్థ ప్రతినిధి, ప్రముఖ సైంటిస్ట్ జోనాథన్ పోర్టర్ మాట్లాడుతూ.. కేవలం 24 గంటల్లోనే ఈ అంచనాలు మూడింతలు పెరిగాయన్నారు మరోవైపు అమెరికా బీమా రంగం కూడా ఈ కార్చిచ్చు దెబ్బకు కుదేలయ్యే పరిస్థితి కనిపిస్తోంది. జేపీ మోర్గాన్, మార్నింగ్ స్టార్ అంచనాల ప్రకారం 20 బిలియన్ డాలర్ల వరకు బీమా సంస్థలకు నష్టం రావచ్చని అంచనా వేస్తున్నారు. మరోవైపు దక్షిణ కాలిఫోర్నియాలో కార్చిచ్చు బాధిత ప్రాంతాల్లో ఆరు నెలల పాటు ప్రభుత్వం ఖర్చులు భరిస్తుందని అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. శిథిలాల తొలగింపు వంటి చర్యల్లో సాయం చేస్తామన్నారు.

### ఒకరి అరెస్ట్

కార్చిచ్చు ఎందుకు రాజుకుంది అనేదానిపై ఇంకా స్పష్టమైన ప్రకటన అధికారుల నుంచి రాలేదు. అయితే.. ఉడ్‌లాండ్ హిల్స్‌లో ఓ వ్యక్తి ఉద్దేశపూర్వకంగా కెన్నిత్ కార్చిచ్చును అంటించినట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటికే భద్రతా దళాలు అతన్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాయి.

# ట్రంప్ సామ్రాజ్యవాద కాంక్ష!




అమెరికా లేదా స్వేచ్ఛా ప్రపంచ రక్షణ కోసం పనామా కాలువను తిరిగి తమకు అప్పగించాలని, డెన్మార్క్‌లోని గ్రీన్‌లాండ్, కెనడాలు తమకు కావాలని, మెక్సికో గల్ఫ్ పేరును అమెరికాగా మారుస్తానని తద్వారా ఆ ప్రాంతంపై తమ ఆధిపత్యం, ప్రపంచ నాయకత్వం మరింతగా ప్రతిబింబిస్తుందని డోనాల్డ్ ట్రంప్ చెప్పాడు. మంగళవారం నాడు విలేకర్ల సమావేశంలో చెప్పిన ఈ మాటలు సామ్రాజ్యవాద కాంక్ష వెల్లడితప్ప మరొకటి కాదు. అమెరికాకు తగులుతున్న ఎదురుదెబ్బల పూర్వరంగంలో ప్రమాద ఘంటికలను గుర్తు చేసింది. స్వీయ రక్షణ సాకుతో ప్రపంచమంతటా 80దేశాల్లో 800కు పైగా చిన్నా పెద్ద మిలిటరీ కేంద్రాలను ఏర్పాటు చేసిన అమెరికా ఆ ముసుగులో ఆధిపత్యం చెలాయించటానికి పూనుకున్న పూర్వరంగంలో ఈ మాటలు ఆశ్చర్యం కలిగించటం లేదు. అంతరంగాన్ని బయటపెట్టాయి. అయితే అది ఆచరణ సాధ్యమా అంటే కాదని వేరే చెప్పనవసరం లేదు. అయినప్పటికీ ట్రంప్ ఎందుకు ఇలా మాట్లాడుతున్నట్లు? రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా పెద్దన్నగా ఉన్నప్పటికీ ఎక్కడా అది పైచేయి సాధించిన ఉదంతం లేదు. చిన్న దేశాలైన వియత్నాం నుంచి ఆఫ్ఘనిస్తాన్ వరకు ఆక్రమించి చివరకు పారిపోయి ప్రాణాలు దక్కించుకోవటాన్ని చూశాము. ఎదురు దెబ్బలు తగులుతున్న పూర్వరంగంలో అనేక దేశాలు అమెరికాను ఖాతరు చేయటం లేదు. ఆ ఉక్రోషంతో మరోసారి అమెరికాకు అగ్రస్థానం తెస్తా అనే నినాదంతో రెండోసారి అధికారానికి వచ్చిన ట్రంప్ అమెరికన్లను ఆకట్టుకొనేందుకు చూస్తున్నాడు. కెనడా రక్షణకు తాము బిలియన్ల కొద్దీ డాలర్లను ఖర్చు చేస్తున్నామని, అక్కడి నుంచి వచ్చే దిగుమతులు తమను దెబ్బతీస్తున్నందున తమ దేశంలో ఒక రాష్ట్రంగా ఉండాలన్న ట్రంప్ ప్రతిపాదనను కెనడా ప్రధాని ట్రూడూ తిరస్కరించాడు. అందుకు ఏమాత్రం అవకాశం లేదన్నాడు. డెన్మార్క్ కూడా అదే చెప్పింది, తమ భవిష్యత్‌ను గ్రీన్‌లాండర్స్ మాత్రమే నిర్ణయించు కుంటారన్నది. ఆర్కిటిక్ ప్రాంతంలో వ్యూహాత్మకంగా కీలకంగా ఉండటమే గాక కేవలం 57వేల మంది జనాభా మాత్రమే ఉన్న ప్రపంచంలోని అతి పెద్ద దీవి గ్రీన్‌లాండ్‌పై అమెరికా కన్ను పడటానికి హైటెక్, విద్యుత్ బాటరీల తయారీకి అవసరమైన ముడిసరుకు అక్కడ పుష్కలంగా ఉండటమే కారణం. భవిష్యత్ విద్యుత్ వాహనాలదే అని తేలిపోయిన కారణంగానే ఆ ప్రాంతం మీద అమెరికా కార్పొరేట్ల కన్నుపడింది. ట్రంప్ ద్వారా తమ వాంఛను వెల్లడించాయి పైకి మాత్రం చైనా, రష్యా నౌకల రాకపోకలను తెలుసుకొనేందుకు అది తమకు మిలటరీ రీత్యా ఎంతో అవసరం అని ట్రంప్ చెప్పాడు. గ్రీన్ లాండ్ కోసం అవసరమైతే మిలిటరీ, ఆర్థిక బలాన్ని వినియోగిస్తామన్నాడు. అమెరికాలో విలీనం కావాలని గ్రీన్‌లాండర్స్ ఓటింగ్ నిర్వహించాలని కూడా చెప్పాడు. అక్కడ పెద్ద అమెరికా అంతరిక్ష కేంద్రం కూడా ఇప్పటికే ఉంది.ట్రంప్ ప్రకటనకు ముందు అతగాడి కుమారుడు ఒక ప్రయివేట్ జెట్‌లో వ్యక్తిగతం పేరుతో గ్రీన్‌లాండ్ పర్యటన జరిపాడు. పనామా కాలువ హంకాంగ్‌కు చెందిన సికె హచిసన్ కంపెనీ ఆధీనంలో ఉంది, రెండు వైపులా ఉన్న రేవులను నిర్వహిస్తున్నది. అమెరికా నౌకలకు ఎక్కువ మొత్తాలను వసూలు చేస్తున్నదని, అది చైనా కంపెనీ అని ట్రంప్ ఆరోపించాడు. దీన్ని పనామా అధ్యక్షుడు జోస్ రావుల్ ములినో ఖండిస్తూ చైనా జోక్యం ఏమాత్రం లేదని స్పష్టం చేశాడు. పసిఫిక్-అట్లాంటిక్ సముద్రాలను కలుపుతూ 1910దశకంలో ఈ కాలువను అమెరికా నిర్మించింది. 2000 సంవత్సరం జనవరి ఒకటి నుంచి పనామా ఆధీనంలోకి వచ్చింది. దాన్ని తమ మిలిటరీ కోసం నిర్మించినందున తమకు తిరిగి కావాలని గతంలో కూడా ట్రంప్ అన్నాడు. తిరిగి తీసుకొనే సమయం వచ్చిందన్నాడు. తానేం మాట్లాడినా అమెరికన్లు గుడ్డిగా నమ్ముతారనే భ్రమలో ఉన్న కారణంగానే 2021లో అమెరికా అధికార కేంద్రం కాపిటోల్ భవనంపై జరిగిన దాడిలో హిజబుల్లా తీవ్రవాదులు పాల్గొన్నట్లు ఆరోపించాడు. వైట్‌హౌస్‌లో ఇంకా అడుగు పెట్టక ముందే ఇలా మాట్లాడుతున్నాడంటే జనవరి 20 తరువాత ఏమంటాడో తెలియదు. నియంత హిట్లర్ ప్రపంచానికి ఎలా ముప్పు తెచ్చాడో డోనాల్డ్ ట్రంప్ తీరుతెన్నులను చూస్తే అదేపని చేసేట్లు అనిపిస్తోంది. యావత్ భూమండలాన్ని చాపమాదిరి చుట్టి చంకలో పెట్టుకోవాలని చూసిన ఆ నాజీ చివరకు దిక్కులేని చావు చచ్చాడు. ఈ పిచ్చివాడిని ఏం చేయాలో కాలమే నిర్ణయిస్తుంది.

# ఇదేనా..హిందూధర్మం



భిక్షకు వెళ్లి అక్కడ అయ్యప్ప స్వాముల సన్నిధిలో 'మా హెడ్మాస్టర్ కన్నెస్వామిగా ఉన్న నన్ను కాలుతో తన్నాడని' చెప్పాడు. దీన్ని ఆసరా చేసుకుని వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ సంబంధిత సంఘాల కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా మెసేజ్‌లు ఫార్వార్డ్ చేశారు. 23న ఉదయం సుమారు 30 మంది అయ్యప్ప స్వామి మాలదారులు, మరో 20 మంది సివిల్ డ్రెస్ వేసుకున్న భజరంగ్ దళ్, విహెచ్‌పీ కార్యకర్తలు పాఠశాల లోపలికి చొచ్చుకొని వచ్చారు.

రాష్ట్ర రాజధానికి ముప్పయి కిలోమీటర్ల దూరంలో ఉన్న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భక్తి ముసుగులో బడిపంతులుపై ఇటీవల జరిగిన దాడి అమానుషమైనది. ప్రజలు, ప్రజా తంత్రవాదులు, విద్యావంతులు, మేధా వులు తీవ్రంగా పరిగణిం చాల్సిన అంశమిది. అయ్యప్పమాల వేసుకున్న విద్యార్థిని అవమానిం చాడనే పేరుతో వీహెచ్‌పీ, ఆరెస్సెస్ కార్యకర్తలు పాఠశాల హెడ్మాస్టర్‌తో విద్యార్థి కాళ్లు మొక్కించడం చూస్తే ఇంతకన్నా దౌర్జన్యం ఏముం టుంది? ఇదంతా ఎవరు చేశారు? దాడి వెనుక పాత్రధారులు, సూత్రధారులెవరు? పాఠశాలను సందర్శించి లోతుగా పరిశీలిస్తే దీని వెనుక ఉన్న సంఘ్‌పరివార్ కుట్ర బయటపడింది. డిసెంబర్ 21న ఎనిమిదో తరగతి విద్యార్థులను సాయంత్రం పాఠశాల ఆవరణలోని గ్రౌండ్‌లో చెట్ల కింద కూర్చోబెట్టి ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు టేబుల్స్ (ఎక్కాలు)అడుగుతున్నాడు. చెప్పిన విద్యార్థులను కూర్చోమని, చెప్పని విద్యార్థులను నిల్చోమని చెప్పాడు. అయ్యప్పస్వామి మాల ధరించిన బి.అరుణ్ అనే విద్యార్థి ఎక్కాలకు సమాధానం చెప్పకపోవడంతో టీచర్ వెనక నుండి వచ్చి ఆ పిల్లవాడిని లేపుతున్న క్రమంలో ఆయన మోకాలు విద్యార్థి వీపునకు తగిలింది. దీంతో ఆ విద్యార్థి మధ్యా హ్నం లంచ్ సమయంలో

'హెడ్మాస్టర్ రాములు సార్' ఎక్కడున్నాడని పాఠశాల ఉపాధ్యాయులను బెదిరిస్తూ వాగ్వాదానికి దిగారు. పరుష పదజాలంతో దురుసుగా మాట్లాడారు. 'వెంటనే పిలిపియ్యండి, ఇక్కడికి రాకపోతే మీ అందరికీ దేహశుద్ధి చేస్తాం' అంటూ మొత్తం పాఠశాల సిబ్బందిని హెచ్చరించారు. హిందూ ధర్మాన్ని కించపరిస్తే ఊరుకునేది లేదు. స్వామియే శరణమయ్యప్ప, జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు.ఇంతలోగా హెడ్మాస్టర్ రాగానే గదిలోకి చొచ్చుకొచ్చి ఆయన చొక్కాను, లోపలి బనీయన్‌ను చింపారు. తలపై, వీపుపై పిడిగుద్దులు గుద్దారు. హిందూ ధర్మాన్ని కించపరిస్తే మీ అందరికీ దేహశుద్ధి తప్పదని హెచ్చ రించారు. వాస్తవంగా అక్కడ ఉన్న సిబ్బంది మొత్తం హిందువులే. ముస్లింలు, క్రైస్తవులు ఏ ఒక్కరూ లేరు. అంతటితో ఆగలేదు. కన్నె స్వామిగా ఉన్న ఆ పాఠశాల విద్యార్థి బి.అరుణ్ కాళ్లు మొక్కించారు. అరుణ్ ఒక్కడి కాళ్లు మాత్రమే కాదు, మొత్తం అయ్యప్ప స్వామి మాలదారులు ఎంతమంది ఇక్కడికి వచ్చారో అందరి కాళ్లు మొక్కాలని భయభ్రాంతులకు గురిచేశారు. ఈ విషయంపై హెడ్మాస్టర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, వారూ కూడా రివర్స్‌గా కేసు పెట్టారు. మున్సిపల్ కమిషనర్, మరికొంతమంది కౌన్సిలర్లు ఈ పంచాయితీ ఎందుకు? రాజీ పడటం మంచిదని ఒత్తిడి తీసుకొచ్చి ఫిర్యాదు ఉపసంహరించుకునే విధంగా చేశారు. విద్యార్థి కాళ్లు ప్రధానోపాధ్యాయుడు మొక్కిన వీడియోను అయ్యప్ప స్వాములే ప్రత్యక్షంగా తమ ఫోన్‌లలో బంధించారు. దాన్ని ఇతర గ్రూపుల్లోకి ఫార్వర్డ్ చేయడంతో విస్తృత ప్రచారం జరిగింది.

ప్రధానోపాధ్యాయుడితో విద్యార్థి కాళ్లు మొక్కించడమేమిటి? అసలు ఎందుకు జరిగింది? ఎవరీ పని చేశారని రాష్ట్రమంతటా సోషల్‌మీడియాలో చర్చ జరిగింది. ఆ తర్వాత కొన్ని ఉపాధ్యాయ, సామాజిక సంఘాలు, ఆ పాఠశాలను సందర్శించడం, విద్యార్థులు, సిబ్బంది నుంచి సమాచారం సేకరించాయి. మాధ్యమాల్లో జరిగిన ప్రచారం తర్వాత గురువు కాళ్లు శిష్యుడు మొక్కడం అనేది గురుశిష్య బంధానికి ఉన్న ఒక గౌరవం. కానీ, విద్యార్థి కాళ్లు ప్రధానోపాధ్యాయుడు మొక్కడమేంటి? ఈ ఘటనపై రాష్ట్రంలో విస్తృత చర్చ జరిగింది. హెడ్మాస్టర్ విద్యార్థిని ఒకవేళ కాలుతో తన్నినా విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి హెడ్మాస్టర్‌ను నిలదీసి అడగవచ్చు, లేదంటే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. కానీ తల్లిదండ్రులు ఎవరు పాఠ శాలకు రాలేదు. ఫిర్యాదూ చేయలేదు. మరి ఎందుకు ఇలా జరిగిందని చూస్తే దీని వెనకాల సంఘ్ పరివార్ శక్తులు మత విద్వేషాలు రెచ్చగొట్టారని వెల్లడైంది. ఈదాడి వెనుక ఉన్నది వారేనని విధితమమైంది. వారు చెప్పే హిందూధర్మం ప్రకారం చూసినా మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని ప్రబోధిస్తుంటారు. ఆచార్యుడు దేవుడితో సమానమని సెలవిస్తారు. భక్తుడు దేవుడు కాళ్లు మొక్కడం మనం ఎక్కడైనా చూశాము. కానీ తుక్కుగూడలో దేవుడే భక్తుడు కాళ్లు మొక్కినట్టుగా ఉంది. ఆచార్యుడు విద్యార్థి కాళ్లు మొక్కడం, ఏ హిందూ ధర్మశాస్త్రంలో ఉందో చెప్పాలి. వారికి హిందూ మతం పైన గాని, ధర్మశాస్త్రాల పైన గాని, వేదాలు, శ్లోకాలు ఉపనిషత్తుల పైన గానీ ఏ రకమైనటువంటి అవగాహన లేదు. కానీ హిందూ ధర్మం, జైశ్రీరామ్ అనే ముసుగులో పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై మాత్రం దౌర్జన్యానికి ఒడిగట్టారు. గురు బ్రహ్మ..గురువిష్ణు.. గురుదేవో మహేశ్వర, గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువే నమః అని అంటాము. విద్యార్థులకి ప్రబోధించే ధర్మమిది. వ్యక్తిగత విశ్వాసంగా ఉండాల్సిన మతం రాజకీయ పబ్బం గడుపుకోటానికి, రాజకీయ ప్రయోజనం కోసం దేవుడిని, భక్తిని అధికారాన్ని మిళితం చేస్తూ ఉన్మాద చర్యలకు ఒడిగడుతున్నారు. ఈ చర్యలను పౌర సమాజం ఖండించాలి. ఈ ఘటన జరిగి రెండు వారాలు కావస్తున్నా అధికారులుగానీ, ప్రజాప్రతినిధులుగానీ పాఠశాల వైపు కన్నెత్తి చూడలేదు. ప్రధానోపాధ్యాయుడిని పరామర్శించ లేదు. షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి కావటంతోనే అతనిపై దాడిచేశారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయాలి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మతో న్మాదుల అరాచకాలకు అడ్డుకట్ట వేయాలి.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత సర్కారుదేనని గుర్తించాలి.